ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 17TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 227 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 17 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 227 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తొలి టెస్టులో భారత్‌కు అనూహ్య ఓటమి


- దక్షిణాఫ్రికా సంచలన విజయం

కోల్‌కతా: టీమ్‌ఇండియా మారలేదు! సొంతగడ్డపై స్పిన్‌ను ఆడటంలో సుదీర్ఘ అనుభవమున్న భారత్.. మరోసారి స్పిన్ తంత్రంలోనే చిక్కుకుని అవమాన కరమైన ఓటమిని చవిచూసింది. సరిగ్గా ఏడాది క్రితం స్వదేశంలో న్యూజిలాండ్, భారత జట్టును స్పిన్ తంత్రంతోనే చుట్టేసి మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఉదంతాన్ని గుర్తుకుతెస్తూ.. దక్షిణాఫ్రికా సైతం అదే మాయతో ఆతిథ్య జట్టుకు తొలి టెస్టులో అనూహ్య షాకిచ్చింది. సఫారీ స్పిన్నర్ల మాయకు 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక భారత బ్యాటింగ్ దళం నానా తంటాలు పడింది. తద్వారా రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఇరుజట్ల మధ్య రెండో టెస్టు ఈనెల 22 నుంచి గువహతి వేదికగా జరుగనుంది.

# మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు

- నాలుగో వండర్ రామోజీ ఫిలిం సిటీ..
- రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణం: సీఎం రేవంత్ రెడ్డి..
- పాత్రికేయ రాజర్షి రామోజీరావు: వెంకయ్య నాయుడు
- నిబద్ధత కలిగిన వ్యక్తి రామోజీరావు: జస్టిస్ ఎన్.వి.రమణ
- రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ఆలోచన ప్రశంసనీయం: చంద్రబాబు





హైదరాబాద్, నవంబర్ 16: (అక్షరం న్యూస్)

మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు దివంగత రామోజీరావు మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలని పలువురు ప్రముఖులు కీర్తించారు. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో 2025 రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు పాల్గొని రామోజీ రావు సమాజానికి చేసిన సేవని గుర్తు తెచ్చుకున్నారు. ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి రామోజీ రావు చేరుకున్న శిఖరాలు అనితర సాధ్యాలని వారంతా ముక్తకంఠంతో అభివర్ణించారు. రామోజీ రావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేశ ఉపరాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్, తెలుగురాష్ట్రాల ముఖ్య మంత్రులు.. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్.. ఇలా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై రామోజీరావు సాధించిన విజయాల్ని గుర్తు చేసుకున్నారు.

రామోజీ రావు అందించిన విలువలు, సంప్రదాయాలను కొనసాగిస్తున్న రామోజీ గ్రూప్ ను అభినందిస్తున్నానని

సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రామోజీ ఫిలిం సిటీలో జరిగిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థలను నిర్వహించడం అంత ఆషామాషీ కాదన్నారు. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి రామోజీ ఫిల్మ్ సిటీ ఒక గొప్ప ఎస్సెట్ అన్నారు. రాష్ట్రంలో నాలుగు వండర్స్ ఉన్నాయని అనుకుంటే%ౌ% అందులో ఒకటి చార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ..

నాలుగో వండర్ గా రామోజీ ఫిలిం సిటీ నిలిచిందన్నారు. స్క్రిప్ట్ తో వచ్చి. ప్రింట్

మిగతా 2వ పేజిలో..



# ఎస్సీలకూ క్రీమీలేయర్ ఉండాల్సిందే

- ఆ తీర్పు ఇచ్చినప్పుడు నన్ను తీవ్రంగా విమర్శించారు
- అయినా తీర్పునకు కట్టుబడి ఉన్నా
- ఐఏఎస్ కొడుకు, కూలీ బిడ్డ సమానమా?
- ఎస్సీల్లో ఉపవర్గీకరణ బాధ్యతను
- రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాం
- ప్రాథమిక హక్కుల రక్షణలో కోర్టులదే కీలక పాత్ర
- న్యాయం చివరి పౌరుడి వరకు చేరాలి
- సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యలు
- ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం
- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు
- జస్టిస్ గవాయ్ మానవతావాది: సీఎం

అమరావతి/గుంటూరు, నవంబరు 16 (అక్షరం న్యూస్)

షెడ్యూల్డ్ కులాల్లోని కొందరికి ఇప్పటికీ రిజర్వేషన్ ప్రయోజనాలు దక్కని పరిస్థితులు ఉన్నాయని, అలాంటివారికి ప్రయోజనం చేకూర్చేందుకు వీలుగా ఉపవర్గీకరణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగిస్తూ తీర్పు ఇచ్చామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ గుర్తుచేశారు. అందులో ఎస్సీలకూ క్రీమీలేయర్ వర్తింపజేయాలని చెప్పిన తనను తీవ్రంగా విమర్శించారని.. అయినప్పటికీ ఆ తీర్పును ఇప్పటికీ సమర్థించుకుంటున్నానని స్పష్టం చేశారు. హైదరాబాద్, బెంగళూరు వంటి పెద్ద నగరాల్లో విద్యను అభ్యసించే ఐఏఎస్ కుమారుడు, గ్రామంలో ఉండే పేద వ్యవసాయ కూలీ బిడ్డ ఇద్దరూ ఎస్సీ కులాలకు చెందినవారే అయినప్పటికీ.. ఇద్దరినీ సమానంగా చూడలేమన్నారు. అలా చూడడం సమాన అవకాశాలు నిరాకరించడమేనని సీజేఐ తేల్చి చెప్పారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆదివారం ఏపీలోని మంగళగిరిలో సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి సీజేఐ ముఖ్య అతి?థిగా హాజరయ్యారు. ఆయన, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాకూర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ 'ఇండియా అండ్ ద లివింగ్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ప్రసంగించారు. ఈ దేశంలోని చివరి పౌరుడి వరకు న్యాయం అందాలని.. ఇది న్యాయవ్యవస్థ

మిగతా 2వ పేజిలో..



# బిహార్ సీఎంగా నితీశే!

- 19 లేదా 20న ప్రమాణ స్వీకారం
- మంత్రివర్గ ఫార్ములా కూడా ఖరారు!
- బీజేపీకి 15-16బీ జేడీయూకు 14 పదవులు

న్యూఢిల్లీ, నవంబరు 16: బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమారే కొనసాగుతారా? మరోసారి ఆయనే సీఎంగా బాధ్యతలు చేపడతారా? అంటే సంబంధిత వర్గాలు అవుననే అంటున్నాయి. ఈ నెల 19 లేదా 20న బిహార్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుందని చెబుతున్నాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో జరిగిన సమావేశంలో బిహార్ మంత్రివర్గ ఫార్ములాను ఖరారు చేసినట్లు సమాచారం. నితీశ్‌నే సీఎంగా కొనసాగించాలని ఆ భేటీలో నిర్ణయించినట్లు విశ్వసనీయ

మిగతా 2వ పేజిలో..

# మార్చిలోపు మరో 7 ప్రయోగాలు

- 2027లో గగన్‌యాన్.. 2028లో చంద్రయాన్-4
- చంద్రుడిపై నుంచి నమూనాలు తీసుకొస్తాం
- వరుస ప్రయోగాలతో ఇస్రో బిజీ బిజీ..
- రాకెట్ల ఉత్పత్తి 3 రెట్లు పెంచేందుకు కృషి
- ఇస్రో చైర్మన్ వి నారాయణన్ వెల్లడి

2వ పేజిలో..

# ఢిల్లీ పేలుడు.. కారు యజమాని అరెస్ట్

### ఆత్మాహుతి దాడి కోసం ఉమర్‌కి సాయం

న్యూఢిల్లీ :నవంబరు 16: ఎర్ర కోట వద్ద ఈ నెల 10న జరిగిన ఆత్మాహుతి దాడి కేసు దర్యాప్తులో గొప్ప ముందడుగు పడింది. సూసైడ్ బాంబర్ టెర్రర్ డాక్టర్ ఉమర్ ఉన్ నబీకి సహకరించిన కశ్మీరీ వ్యక్తి అమీర్ రషీద్ అలీని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఢిల్లీలో అరెస్ట్

మిగతా 2వ పేజిలో..

# ఐ బొమ్మ క్లోజ్

- బప్పం టీవీ కూడా బంద్
- తమను సవాలు చేసిన ఇమ్మడి రవితోనే ఆ వెబ్‌సైట్లు మూసివేయించిన పోలీసులు
- రవి ఇంటి పేరే ఐ బొమ్మలో 'ఐ'.. రవిని కస్టడీకి కోరుతూ పోలీసుల పిటిషన్
- రవి ఇలా ఎందుకు చేశాడో మాకు తెలీదు : రవి తండ్రి అప్పారావు

హైదరాబాద్ నవంబరు 16 (అక్షరం న్యూస్)

ఐ బొమ్మ, బప్పంటీవీల్లో పైరసీ సినిమాల ఆట ముగిసింది. 'మా దగ్గర కోట్ల మంది డేటా ఉంది. మా మీద ఫోకస్ చెయ్యకండి, మమ్మల్ని ఆపలేరు.. వెతకలేరు' అంటూ గతంలో తమకు సవాలు విసిరిన ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవితోనే పోలీసులు ఆ వెబ్‌సైట్లను మూసి వేయించారు. ఇమ్మడి రవిని శనివారం అరెస్టు చేసిన సైబర్ క్రైం పోలీసులు.. అతడి వద్ద నుంచి వెబ్ లాగిన్‌లు, సర్వర్ వివరాలు తీసుకొని అతనితోనే ఆయా సైట్లను మూసివేయించారు. పోలీసులు సాధించిన ఈ విజయంపై సినీ పరిశ్రమ నుంచిప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు ఇమ్మడి రవిని శనివారం అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు అతడికి రిమాండ్ విధించింది. అయితే, కేసు దర్యాప్తులో భాగంగా రవిని మరింత లోతుగా విచారించేందుకు ఏడు రోజుల కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. రవిని అదుపులోకి తీసుకొని లోతుగా విచారిస్తే..ఈ పైరసీ వ్యవహారం వెనక ఇంకెవరు ఉన్నారో తెలుస్తుందని పోలీసులు

మిగతా 2వ పేజిలో..

# ఢిల్లీ పేలుడు.. కారు యజమాని అరెస్ట్

➢ మొదటి పేజీ తరువాయి

చేసింది. ఈ ఉగ్రదాడికి ఉపయోగించిన హ్యుండయ్ ఐ20 కారు అమీర్ పేరు మీద రిజిస్టర్ అయినట్లు గుర్తించిన తర్వాత అతనిని అరెస్ట్ చేశారు. ఉమర్ వద్దకు ఈ కారు చేరడంలో సహాయపడటం కోసం అమీర్ కశ్మీరు నుంచి ఢిల్లీకి వచ్చాడు. ఈ కారులోనే ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్ (ఐఈడీ)ని అమర్చి, ఉమర్ ఎర్ర కోట వద్ద ఆత్మాహుతి దాడి చేశాడు. ఈ కారులో కాలిపోయిన మృతదేహం ఉమర్‌దేనని ఫోరెన్సిక్ విశ్లేషణలో తేలింది. ఈ దాడి కోసం ఉమర్‌తో కలిసి అమీర్ కుట్ర పన్నినట్లు ఎన్ఐఏ గుర్తించింది. టెర్రర్ డాక్టర్ ఉమర్ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న సంగతి తెలిసిందే.

### హర్యానా వైద్యురాలి అరెస్ట్

వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌పై దర్యాప్తులో భాగంగా హర్యానాకు చెందిన డాక్టర్ ప్రియాంక శర్మను అరెస్ట్ చేశారు. ఆమె జమ్ముకశ్మీరులోని అనంత్‌నాగ్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలలో పని చేస్తున్నారు. జమ్ముకశ్మీరు పోలీస్ కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ నెల 10న ఢిల్లీలోని ఎర్ర కోట వద్ద జరిగిన పేలుడు కేసు దర్యాప్తుతో కూడా ఈ దర్యాప్తుకు సంబంధం ఉంది. అనంత్‌నాగ్ ప్రభుత్వ వైద్య కళాశాలలో గతంలో పని చేసిన అదీల్‌ను ప్రశ్నించిన తర్వాత డాక్టర్ శర్మ పేరు వెలుగులోకి వచ్చింది. టెర్రర్ మాడ్యూల్‌కు లాజిస్టికల్, ఆర్థిక సహకారం అందజేసిన వారి పేర్లు బయటకు వచ్చాయి.

### ప్రజల పైకి మదర్ ఆఫ్ సాతాన్!

'మదర్ ఆఫ్ సాతాన్' గా పిలిచే ట్రియాసిటోన్ ట్రైపెరాక్సైడ్(టీఏటీపీ)ను ఢిల్లీలోని ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఉపయోగించిన పేలుడులో ఉపయోగించారని పోలీసులు భావిస్తున్నారు. ఈ టీఏటీపీ పొడి కేవలం వేడి వల్ల పేలిపోతుంది. ఈ టీఏటీపీని ఢిల్లీ పేలుడులో ఉపయోగించారా లేదా అనే విషయంలో ఫోరెన్సిక్ నిపుణులు ఇంకా పరీక్షలు నిర్వహిస్తున్నారు. 2017లో బార్సిలోనా దాడులు, అదే ఏడాది మాంచెస్టర్ బాంబు పేలుడు, 2016లో బస్సెల్స్ పేలుళ్లు, 2015 పారిస్ దాడిలో టీఏటీపీని ఉపయోగించారు.

### ఢిల్లీ పేలుడు స్థలంలో 9ఎంఎం బుల్లెట్లు

సైనికులు మాత్రమే వాడే మూడు 9ఎంఎం బుల్లెట్లు ఘటనాస్థలంలో దొరకటం సంచలనంగా మారింది. ఈ మూడింట్లో ఒక బుల్లెట్ వాడేసినట్టు ఢిల్లీ పోలీస్ వర్గాలు తెలిపాయి. కేసు దర్యాప్తులో ఇది కొత్త కోణాన్ని సృష్టించిందని పోలీసులు భావిస్తున్నారు.

# మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు

➢ మొదటి పేజీ తరువాయి

తీసుకుని వెళ్లండి అని రామోజీ ఫిలిం సిటీని ప్రారంభించినప్పుడు అనేవారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు ఫిల్మ్ సిటీని ఆస్థాయిలో తీర్చిదిద్దారన్నారు. నిద్రలేవగానే ఈనాడు చదవడం.. నిద్రపోయే ముందు ఈటీవీ వార్తలు చూడడం అందరికీ అలవాటుగా మారిపోయిందన్నారు. వాస్తవాలను అందించాలన్న తపన వారిలో కనిపిస్తుందని, పచ్చళ్లు తింపించినా, పత్రిక చదివించినా అది రామోజీ రావుకే సాధ్యమైందన్నారు. ప్రతీ రంగంలో రామోజీ రావు తన ముద్ర వేశారన్నారు. రామోజీ ఎక్సలెన్స్ అవార్డు పొందిన వారికి అభినందనలు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. మనందరం రామోజీ రావు ఆలోచనలని భవిష్యత్ తరాలకి అందించే ప్రయత్నం చేయాలని సీఎం అన్నారు. రామోజీ ఒక పేరు కాదు%ొ% ఒక బ్రాండ్ ఆ బ్రాండ్ ను అలాగే కొనసాగించాలన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు.

రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

### పాత్రికేయ రాజర్షి రామోజీరావు: వెంకయ్య నాయుడు

పాత్రికేయ రాజర్షి రామోజీరావు అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసించారు. అక్షర శక్తికి సరికొత్త నిర్వచనమిచ్చిన రామోజీరావు స్వయం కృషి, క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, కార్యదీక్షతలే ఆయుధాలుగా అనేక రంగాల్లో విజయాలు సాధించి భవిష్యత్ తరాలకు మార్గదర్శనం చేశారని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో రామోజీ రావు స్థానం శాశ్వతమని, రామోజీరావులా ప్రజా జీవితంపై ముద్రవేసిన వ్యక్తి ఇటీవలి కాలంలో మరొకరు లేరని కొనియాడారు.

### నిబద్ధత కలిగిన వ్యక్తి రామోజీరావు: జస్టిస్ ఎన్.వి.రమణ

రామోజీరావు నిబద్ధత కలిగిన వ్యక్తి అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. రామోజీరావు ఎప్పుడూ అధికారాన్ని కోరుకోలేదని, ఎప్పుడూ తన పత్రికను స్వప్రయోజనాల కోసం వాడుకోలేదని చెప్పుకొచ్చారు. సారా వ్యతిరేక, సమాచార హక్కు ఉద్యమాలను రామోజీరావు ప్రోత్సహించారని, ప్రజాస్వామ్య పరిరక్షణలో రామోజీరావు కీలక పాత్ర పోషించారని జస్టిస్ రమణ కీర్తించారు.

### రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ఆలోచన ప్రశంసనీయం: చంద్రబాబు

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం ప్రశంసనీయమని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళ-సంస్కృతి, మహిళా సాధికారత, యూత్ ఐకాన్ విభాగాల్లో అవార్డులివ్వడం హర్షణీయమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సమాజసేవలో ప్రజల్ని భాగస్వాములను చేసిన వ్యక్తి రామోజీరావు అని.. ఎలాంటి విపత్తు వచ్చినా తనదైన శైలిలో సేవలు అందించారని చంద్రబాబు తెలిపారు. రామోజీరావు ఒక్క పిలుపు ఇస్తే ప్రజలు బాగా స్పందించేవారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఒక సీఎంగా తెలుగు భాషను కాపాడేందుకు ఏమైనా చేస్తానని.. రామోజీ రావు స్ఫూర్తిగా తెలుగు భాష సంరక్షణ కోసం ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా చంద్రబాబు మాట ఇచ్చారు.

### రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణం: రేవంత్‌రెడ్డి

రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణంగా నిలిచాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరమంటే నాలుగు అద్భుతాలు గుర్తొస్తాయని.. అందులో మొదటిది ఛార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ, నాలుగు.. రామోజీ ఫిల్మ్‌సిటీ అని సీఎం చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ ఆస్కార్ అవార్డుల వరకు ఎదిగిందంటే ఇందులో రామోజీ ఫిల్మ్ సిటీ ఎంతో తోడ్పాటునందించిందని సీఎం తెలిపారు. ఉదయం లేవగానే ఈనాడు పేపర్ చదవడం.. రాత్రి ఈటీవీ న్యూస్ చూసి నిద్రపోవడం తెలుగు ప్రజలకు రామోజీరావు అలవాటుగా మార్చారని రేవంత్ తెలిపారు.

### అవార్డులు వీరికే..

ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన, సమాజహితమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఏడుగురికి రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డులు దక్కాయి. వీరిలో అమలా రూయా (గ్రామీణాభివృద్ధి), శ్రీకాంత్ బొల్లా (యూత్ ఐకాన్), మాధవీలత (సైన్స్ అండ్ టెక్నాలజీ), ఆకాశ్ టాండన్ (మానవసేవ), ప్రసన్న శ్రీ (కళ- సంస్కృతి), జైదీప్ హార్డికర్ (జర్నలిజం), పల్లవి ఘోష్ (మహిళా సాధికారత) ఉన్నారు.

# ఎస్సీలకూ క్రీమీలేయర్ ఉండాల్సిందే

➢ మొదటి పేజీ తరువాయి

బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రాథమిక హక్కుల పరిరక్షణలో కోర్టుల పాత్ర కీలకమని.. హక్కుల ఉల్లంఘన జరిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. మహారాష్ట్రలోని మారుమూల ప్రాంతమైన అమరావతి నుంచి వచ్చి.. న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానాన్ని చేపట్టానంటే.. అందుకు భారత రాజ్యాంగమే కారణమని చెప్పారు.

### రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే..

'రాజ్యాంగం కల్పించిన హక్కుల కారణంగానే ఎస్సీ సామాజికవర్గానికి చెందిన కేఆర్ నారాయణన్, రామ్‌నాథ్ కోవింద్ రాష్ట్రపతిగా చేశారు. మొదటిసారి మహిళా రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఉన్నారు. ఆమె కేవలం మహిళ మాత్రమే కాదు. గిరిజన సమాజానికి కూడా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాజ్యాంగం వల్లే ఒక చాయ్‌వాలా దేశానికి ప్రధానమంత్రి కాగలిగాడు. మీ సొంత రాష్ట్రం నుంచి ఎస్సీ వర్గానికి చెందిన బాలయోగి లోక్‌సభ స్పీకర్ అయ్యారు. అలానే మహిళా స్పీకర్‌గా మీరాకుమారి బాధ్యతలు నిర్వహించారు. రాజ్యాంగం వల్లే ఎస్సీ వర్గాలకు చెందిన వివిధ రాష్ట్రాల్లో సీఎసలు, డీజీపీలు అయ్యారు' అని సీజేఐ స్పష్టం చేశారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నాలుగు స్తంభాలు మన రాజ్యాంగానికి మూలాధారాలని తెలిపారు. 75 ఏళ్లుగా శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు.. సామాజిక, ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు పనిచేస్తున్నాయన్నారు. 'రాజ్యాంగం స్థిరమైన పత్రంగా ఉండకూడదని, వికాసం చెందుతూ సజీవపత్రంగా ఉండాలని అంబేద్కర్ భావించారు. సామాజిక, ఆర్థిక సవాళ్లకు సమాధానం ఇవ్వడాన్ని అవసరమైనప్పుడు రాజ్యాంగాన్ని సవరించేందుకు వీలు కల్పించారు. 1951లో మొదటిసారి రాజ్యాంగానికి పార్లమెంటు సవరణ చేసింది. సుప్రీంకోర్టు సైతం రాజ్యాంగ సవరణ చేసే అధికారం పార్లమెంటుకే ఉందని చెప్పింది. సామాజిక, ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో పార్లమెంటు రాజ్యాంగ సవరణలు చేస్తూనే వస్తోంది' అని జస్టిస్ గవాయ్ వివరించారు.

### రెండు అమరావతులు.. యాదృచ్ఛికం

'అమరావతిలోని ఒక చిన్న మురికివాడలోని మున్సిపల్ పాఠశాల నుంచి వచ్చిన నేను న్యాయవ్యవస్థలో అత్యున్నత పదవిని చేరుకోగలిగాను. భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నేను హాజరైన మొదటి కార్యక్రమం నా స్వస్థలమైన మహారాష్ట్రలోని అమరావతి. ఆ కార్యక్రమానికి.. సీజేఐగా విధులు నిర్వహించి రిటైరైన జస్టిస్ ఎన్వీ రమణ వచ్చి ఆశీస్సులు అందజేశారు. మరో రెండ్రోజుల్లో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా పదవీ విరమణ చేయబోతున్నాను. ఇది నేను హాజరవుతున్న చివరి కార్యక్రమం. అదీ ఇక్కడి అమరావతిలో జరగడం యాదృచ్ఛికం. ఇలా నా ప్రయాణం అమరావతిలో ప్రారంభమై, అమరావతిలోనే ముగుస్తోంది. రెండు అమరావతులకు గొప్ప చారిత్రక ప్రాముఖ్యం ఉంది. మహారాష్ట్రలోని అమరావతిని ఇంద్రపురిగా భావిస్తారు. ఇక్కడి అమరావతిని కూడా ఇంద్రుడి రాజధానిగా భావిస్తుండడం విశేషం' అని జస్టిస్ గవాయ్ తెలిపారు.

### ప్రాథమిక హక్కులకు భంగం ఏర్పడితే..

'రాజ్యాంగ సభ ఏర్పడిన తర్వాత రాజ్యాంగ లక్ష్యాలకు సంబంధించి 1946 డిసెంబరు 9న జవహర్‌లాల్ నెహ్రూ తీర్మానం ప్రవేశపెట్టగా.. అందులో లోపాలు ఉన్నాయని అంబేద్కర్ ఎత్తిచూపారు. పౌరుల హక్కుల గురించి మాత్రమే ప్రస్తావించి, పరిష్కారాలు చూపనప్పుడు హక్కుల కల్పనకు అర్థం ఉండదన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు సుప్రీంకోర్టు తలుపు తట్టేందుకు వీలుగా రాజ్యాంగంలో 32వ అధికరణను చేర్చారు' అని జస్టిస్ గవాయ్ చెప్పారు.

### జస్టిస్ గవాయ్ గొప్ప మానవతావాది..ఆయన తీర్పులు చిరస్థాయిగా నిలిచిపోతాయి: చంద్రబాబు

కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ.. జస్టిస్ బీఆర్ గవాయ్‌ను గొప్ప మానవతావాదిగా అభివర్ణించారు. సమానవత్వాన్ని మాటల్లోగాక చేతల్లో చూపించే మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. న్యాయమూర్తిగా ఆయన ఇచ్చిన తీర్పులు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందజేశారు. మోదీ చాయ్‌వాలాగా జీవనం సాగించి నేడు ప్రధానమంత్రి అయ్యారంటే అది రాజ్యాంగం గొప్పదనమే. ఒక వ్యక్తికి ఒక ఓటు అనేది అంబేద్కర్ ఇచ్చిన వరం' అని చెప్పారు. సమాజంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వాటిని సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయవ్యవస్థేనన్నారు. సోషల్ మీడియా వచ్చాక ప్రతీ ఒక్కరూ సంపాదకులు అయిపోతున్నారని.. వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

### ఇద్దరు సీజేఐలూ రాష్ట్రంలోనే..

ఈ నెల 23న పదవీవిరమణ చేయనున్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, ఆ మర్నాడు ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ సూర్యకాంత్ ఆదివారం ఏపీలోనే ఉండడం యాదృచ్ఛికం. జస్టిస్ సూర్యకాంత్ తిరుమలేశుడిని దర్శించుకోవడానికి రాష్ట్రానికి వచ్చారు.

### శ్రీవారి సేవలో జస్టిస్ సూర్యకాంత్

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ సూర్యకాంత్ ఆదివారం తిరుమల శ్రీవేంకటేశ్వరుడిని దర్శించుకున్నారు. ఆయనకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు.

# ఐ బొమ్మ క్లోజ్

➢ మొదటి పేజీ తరువాయి

భావిస్తున్నారు. కాగా, రవిపై నమోదైన తీవ్ర నేరం దృష్ట్యా అతనికి ఇప్పట్లో బెయిల్ వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది.

### ఐ బొమ్మలో ఐ అంటే ఇమ్మడి

ఏపీలోని విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి తన ఇంటి పేరులోని మొదటి అక్షరం ఐ ని తీసుకొని ఐ బొమ్మ పేరుతో వెబ్‌సైట్ ప్రారంభించాడు. ముంబైలో ఎంబీఏ పూర్తి చేసిన ఇమ్మడి రవి.. రెండు ఐటీ సంస్థలకు సీఈవోగా పని చేశాడు. కొన్నేళ్లకు ఆ ఉద్యోగం మానేసి నేరాల బాటపట్టాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ యువతిని ప్రేమించి పెళ్లాడిన రవి.. ఐదేళ్ల క్రితం విడాకులు తీసుకున్నాడు. ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లి ఐబొమ్మ కార్యకలాపాలు మొదలు పెట్టాడు. కొత్త సినిమాని విడుదలైన రోజే దొంగచాటుగా థియేటర్లలో వీడియో తీయించడం, వాటిని వెంటనే ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం చేస్తుండేవాడు. అలాగే ఓటీటీలో విడుదలైన సినిమాలను కూడా హెచ్‌డీ ప్రింట్‌తో ఐబొమ్మలో అప్‌లోడ్ చేసేవాడు. ఐబొమ్మ దెబ్బకు సినీ నిర్మాతలు, ఓటీటీ సంస్థలు తీవ్రంగా నష్టపోయేవి. ఈ క్రమంలో సినీ పరిశ్రమ నుంచి వచ్చిన ఫిర్యాదులు, విజ్ఞప్తుల మేరకు ఐబొమ్మపై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు దృష్టి పెట్టారు. దీంతో మమ్మల్ని ఆపలేరు, వెతకలేరు అంటూ పోలీసులను సవాలు చేస్తూ ఐబొమ్మ వెబ్‌సైట్‌లో రెండేళ్ల క్రితం ఓ పోస్టు ప్రత్యక్షమైంది. ఈ పోస్టు సోషల్ మీడియాలో దుమారమే రేపగా.. కేసును పోలీసులు మరింత సవాలుగా తీసుకున్నారు. అయితే, పోలీసు నిఘా పెరగడంతో తెలివి ప్రదర్శించిన రవి బప్పం టీవీ పేరిట మరో ఖాతా ప్రారంభించి కొంతకాలంగా అందులో పైరసీ సినిమాలు అప్‌లోడ్ చేస్తున్నాడు. ఐబొమ్మ నిర్వాహకులను ఎలాగైనా పట్టుకుంటామని మూడు నెలల క్రితం అప్పటి హైదరాబాద్ సీపీ ఆనంద్ కూడా ప్రకటించారు. ఈ క్రమంలో నెదర్లాండ్స్ నుంచి హైదరాబాద్ వచ్చిన ఇమ్మడి రవిని.. కూకట్‌పల్లిలోని అతడి నివాసంలోనే అరెస్టు చేసిన పోలీసులు కటకటాల్లోకి నెట్టారు. కాగా, కూకట్‌పల్లిలోని రెయిన్‌బో విస్టా ఫేజ్-2 అపార్ట్‌మెంట్‌లో రవికి ఓ ఫ్లాట్ ఉందని పోలీసులు గుర్తించారు. రవి అప్పుడప్పుడు అక్కడికి వచ్చి వెళుతుంటాడని, రవికి సంబంధించిన ఇతర వివరాలు తమకు తెలియని ఆ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు పోలీసులకు తెలిపారు.

### ఎందుకు ఇలా చేశాడో తెలియదు

ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి తండ్రి ఇమ్మడి అప్పారావు విశాఖపట్నంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రవి ఎందుకు ఇలా చేశాడో తమకు తెలియదని చెప్పారు. రవి రాంగ్ రూట్‌లో వెళ్లాడని, ఆ సంగతిని ఇక పోలీసులే చూసుకుంటారని పేర్కొన్నారు. తాము చూసిన అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి నిరాకరించిన రవి.. హైదరాబాద్‌కు చెందిన ఓ యువతి ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని చెప్పారు. కొన్నాళ్లకు ఆమె నుంచి విడాకులు తీసుకున్నాడని తెలిపారు.

# బిహార్ సీఎంగా నితీశే!

➢ మొదటి పేజీ తరువాయి

వర్గాలు తెలిపాయి. మంత్రివర్గంలో సింహభాగం పదవులు బీజేపీకే దక్కనున్నట్లు తెలుస్తోంది. 15-16 పదవులు కాషాయ పార్టీకి, 14 పదవులు జేడీయూకు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ పార్టీ ఎల్జేపీకి మూడు, మరో కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝి పార్టీ హిందుస్థానీ అవామ్ మోర్చా(హెచ్ఏఎం)కు ఒకటి, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం)కు ఒకటి చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం.

### ఇదీ ప్రక్రియ..

బిహార్‌లో 18వ అసెంబ్లీ ఏర్పాటుకు సంబంధించి ఆదివారం నోటిఫికేషన్ జారీ చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల తుది ఫలితాలను కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌కు వివరిస్తారు. సోమవారం నితీశ్‌కుమార్ క్యాబినెట్ సమావేశం నిర్వహిస్తారు. 17వ శాసనసభను రద్దు చేస్తూ తీర్మానం ఆమోదిస్తారు. అనంతరం ఆయన తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పిస్తారు. కూటమి నేతలు సమావేశమై ఎన్డీయే శాసనసభాపక్ష నేతను ఎన్నుకుంటారు. బుధ లేదా గురువారం సీఎం, మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని భావిస్తున్నారు. ప్రధానమంత్రి మోదీ షెడ్యూల్‌ను బట్టి ప్రమాణ స్వీకార తేదీని ఖరారు చేయనున్నారు. నితీశ్ పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణం చేయనుండడం విశేషం. ఈ కార్యక్రమానికి ప్రధాని హాజరుకానున్నారు.

# మార్చిలోపు మరో 7 ప్రయోగాలు



కోల్‌కతా, నవంబరు 16: ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి వరకు ఇస్రో మరో ఏడు ప్రయోగాలు చేపట్టనుందని సంస్థ చైర్మన్ నారాయణన్ తెలిపారు. 2027లో చేపట్టనున్న మానవసహిత అంతరిక్ష మిషన్ గగన్‌యాన్‌కు ఏర్పాట్లు చేసుకుంటూనే.. ఈ ప్రయోగాలు చేపట్టేందుకు ప్లాన్ చేస్తున్నట్టు వివరించారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. ఇస్రో ముందున్న లక్ష్యాలను ఆయన వివరించారు. 2026 మార్చిలోగా ఏడు ప్రయోగాలు చేపట్టనున్నామని, వాటిలో ఒక వాణిజ్య కమ్యూనికేషన్ ఉపగ్రహ ప్రయోగంతోపాటు పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ మిషన్లు కూడా ఉన్నాయని తెలిపారు. పూర్తిగా భారతీయ సంస్థలే తయారుచేసిన పీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం వీటిలో ఒక మైలురాయిగా నిలవనుందన్నారు. చంద్రునిపై దిగడమే కాకుండా అక్కడి నుంచి కొన్ని నమూనాలను తీసుకొచ్చే లక్ష్యంతో చేపట్టనున్న చంద్రయాన్-4 మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపిందని నారాయణన్ చెప్పారు. ఈ ప్రయోగాన్ని 2028లో చేపడతామని వెల్లడించారు. ఇక చంద్రుని దక్షిణ ధ్రువంలో నీటి మంచును అధ్యయనం చేయడం కోసం జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ (జాక్సా)తో కలిసి సంయుక్తంగా చేపట్టనున్న లూపెక్స్ మిషన్ కూడా తమ ప్రణాళికల్లో ఉందని చెప్పారు. రాబోయే మూడేళ్లలో రాకెట్ల ఉత్పత్తిని మూడు రెట్లు పెంచుతామని చెప్పారు. కాగా.. గగన్‌యాన్ మిషన్‌పై నెలకొన్న సందేహాలపై కూడా ఇస్రో చైర్మన్ స్పష్టతనిచ్చారు. ఈ మిషన్‌ను 2027 నాటికి చేపట్టే ప్రణాళికలో ఎలాంటి మార్పు లేదన్న ఆయన.. వ్యోమగాములతో కూడిన ఈ యాత్రకు ముందు మూడు మానవరహిత టెస్టింగ్ మిషన్లు ఉంటాయని చెప్పారు. వీటిలో భాగంగా తొలి ప్రయోగాన్ని ఈ ఏడాది పూర్తిచేస్తామన్నారు. మానవసహిత ప్రయాణం 2027లో ఉంటుందని తెలిపారు.

# మెగా జాబ్ మేళా..2,915 ఉద్యోగాలు

- సింగరేణి సంస్థ సౌజన్యంతో కొత్తగూడెంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇతర జిల్లాల నుంచి భారీ ఎత్తున జాబ్ మేళాకు హాజరైన నిరుద్యోగులు
- జాబ్ మేళా వేదికగా 374 మందికి సింగరేణి కారుణ్యనీయామక పత్రాలు అందజేత
- 2,915 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు... తక్షణ నియామక పత్రాలు
- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నాం కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్ 16/ అక్షరం న్యూస్ : సింగరేణి సంస్థ సౌజన్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ స్థానిక కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారానికి



పెద్ద ఎత్తున యువత స్పందించింది. 71 కంపెనీలతో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా కలిపి మొత్తం 8,500 మంది నిరుద్యోగ యువతి , యువకులు ఉద్యోగాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవడం విశేషం. తెలంగాణ రాష్ట్రంలోనీ వివిధ ప్రముఖ కంపెనీలు నిర్వహించిన ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులలో సుమారు 2,915 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఎంపికైన వారికి ఆయా కంపెనీలు తక్షణ నియామక పత్రాలు అందజేయగా, మరికొందరికి తదుపరి దశ ఇంటర్వ్యూలకు , ట్రైనింగ్ కు అవకాశాన్ని కల్పించాయి. ఈ కార్యక్రమాన్ని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సింగరేణి సంస్థ సిఎం అండ్ ఎండి బలరామ్ ,డైరెక్టర్ పా గౌతం పోట్రు జ్యోతి ప్రజల్వన చేసి జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## కృషి పట్టుదలే విజయానికి సోపానాలు,ఈ

ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు రంగాల్లో ఉన్న అవకాశాలు చేజిక్కించుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఉద్యోగాలు రానివారు నిరుత్సాహానికి గురుకావద్దని, భగత్సింగ్, చేగవేరా, అంబేద్కర్, అబ్రహం లింకన్ వంటివారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. నేడు ఎంతో అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానాన్ని క్రమంగా పెంచుకుంటూ, ఆంగ్లభాషపై పట్టుపెంచుకోవాలని సూచించారు. కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు వస్తుందని, అనుభవం ఎంతో గొప్పదని తెలిపారు. ఓటమి నుంచి నేర్చుకున్న పాఠలాను నెమరు వేసుకుంటూ ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కుతూ ముందుకు సాగిన వారు జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినప్పటికీ చలించరన్నారు. పుట్టగానే ఎవ్వరూ గొప్పవారు కారని, పేదరికం నేర్పిన పాఠాలను మదిలో పెట్టుకుని ఎదిగేందుకు ప్రయత్నించిన వారే మేధావులని, ప్రస్తుతం మన మధ్యలో ఉన్న ఐఏఎస్. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐపిఎస్, ఎస్పి రోహిత్ రాజు మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన వారే అని, వారు నేడు నమాజంలో ఉన్నతమైన హెూదాల్లో ఉన్నారని, అందుకు వారు చేసిన కృషే కారణం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి

జరుగుతుందని, ఎన్నడూ జరగని అభివృద్ధి ఈ రెండేళ్లలో ఈ నియోజకవర్గంలో జరిగిందన్నారు. శిథిలావస్తకు చేరిన బస్టాండ్ ను పూర్తిగా తొలగించి రూ.16 కోట్లతో నూతన భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. కొత్తగూడెం రూపురేఖలు మార్చేందుకు మల్టిఫెక్సీతో పాటు షాపింగ్ కాంప్లెక్ నిర్మించనున్నామని, తద్వారా అందే విధంగా పోస్టాఫీస్ సెంటర్ నుండి డబుల్ రోడ్ నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో రద్దీని తగ్గించేందుకు రూ.400 కోట్లతో బైపాస్ రోడు నిర్మించనున్నామని తెలిపారు. ఇప్పటికే ఎర్త్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగిందని, త్వరలో ఐటీ హాబ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాల్వంచ కేటిపిఎస్లో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు విద్యుత్ కేంద్రాలను త్వరలో



కూడా పెద్దపీట వేస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటిలు నియోజకవర్గాభివృద్ధికి ఎంతగానే సహకరిస్తున్నారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చదువే మనిషి జీవితాన్ని అందంగా మారుస్తుంది జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



ఉంటాయని, చదువుకునే రోజుల్లో చదువులపైనే శ్రద్ధ పెట్టాలని, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలన్నారు. అనంతరం డైరెక్టర్ పా గౌతం పోట్రు మాట్లాడుతూ యువత ఉద్యోగాలు సాధించి ఉన్నతస్థానాల్లో నిలవాలని, సింగరేణి కార్మికులు సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. అనంతరం సిఎం అండ్ ఎండి బలరామ్ నాయక్ మాట్లాడుతూ తాము చుదువుకునే రోజుల్ల ఇన్ని సౌకర్యాలు లేవని, పట్టుదలలే పెట్టుబడిగా కష్టపడి చదివామని, ఇళ్లకు దూరంగా ఉంటూ కాలేకడుపులతో పుస్తకాలతో కుస్తీవట్టామని అందుకే నేడు మీముందు సగర్వంగా నిలిచామని తెలిపారు. అనంతరం కారుణ్య నియామకాల్లో భాగంగా 374 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు.



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పేదరికం గొప్ప వరమని, ఆ నేపథ్యం

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎక్సే సాబీర్ పాషా, సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్ రాజు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ (ఏఐటియూసి) గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, సెంట్రల్ సెక్రెటరి వంగా వెంకట్, కార్పోరేట్ సెక్రెటరీ రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ నాయకులు, ప్రెసిడెంట్ త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్ రంజాక్, పితాంబరం, ఏఐటియూసి నాయకులు వట్టికొండ మల్లిఖార్జున రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, నలిగంటి శ్రీనివాస్, ఉప్పుశెట్టి రాహుల్, ఫయూమ్, భూక్య ధన్రు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరం,తెలివితేటలు ఎవరి సొత్తు కాదు

కృషి, పట్టుదల, సమయ పాలనను పాటించి చదువులు సాగిస్తే విజయాలు వాటంతటవే వరిస్తాయని, నేటి యువత పెద్ద ఎత్తున చదువులపై శ్రద్ధ పెట్టి భవిష్యత్ను బంగారుమయంగా తీర్చుదిద్దుకోవాలని, ఇలాంటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోని ఉద్యోగాలు సాధించి ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించుకోవాలని, ఈ జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరమని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉన్నత చదువులు చదువుకుని ఎందరో నిరుద్యోగులుగా ఉన్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం కేంద్రంగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని, తెలివితేటలు ఏ ఒక్కరి సొత్తుకాదని, పట్టుదలతో చదివి పైకి ఎదగాలన్నారు. ప్రభుత్వ

నెలకొల్పేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని, ఇందుకోసం ఢిల్లీకి చెందిన ఓ సంస్థ ద్వారా సర్వే కూడా చేసినట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు తీవ్ర కృషి జరుగుతోందని, ఇందుకు కలెక్టర్ తోడ్పాటు మరువలేనిది అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో డయాలిస్ రోగుల సౌకర్యార్థం 20 డయాలిస్ యంత్రాలను అందుబాటులోనికి తెచ్చామని, మౌళిక నదుపాయాల కల్పనతో పాటు ప్రజారోగ్యానికి



నుండివచ్చి నేను కష్టపడి చదువుకుని జిల్లా కలెక్టర్ స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. చదువొక్కటే మనిషి జీవితాన్ని అందంగా మారుస్తుందని, ఆ చదువుని నమ్ముకున్న వారు ఎవ్వరూ చెడిపోలేదన్నారు.

## చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలీ జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు

జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ యువత జీవితాలు వారి నడవడికమీద ఆధారపడి



## ఆధునిక యంత్రాలతో వ్యవసాయం మరింత లాభసాటిప్రణవ్

- డ్రోన్ స్ప్రే పై రైతులకు అవగాహన కల్పించాలి.
- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం.
- డ్రోన్ స్ప్రే నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రణవ్



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 16/అక్షరం న్యూస్:

ఆధునిక కాలంలో రైతులకు డ్రోన్ స్ప్రే పై అవగాహన కల్పించి,వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా తీర్చిదిద్దాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని డ్రోన్ స్ప్రే నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డ్రోన్ స్ప్రే వలన కలిగే లాభాలు,రైతుకు ఏ విధంగా వీటి వాడకం వల్ల ఉపయోగం కలుగుతుందో తెలియజేయాలని యజమానిని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని,ఇలాంటి ఆధునిక యంత్రాలతో రైతులకు మరింత లాభసాటిగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో, పట్టణ సీఐ. రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకర రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద తీరును పరిశీలించిన ఆర్టీ ఎ మెంబర్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 16:

జనగామ జిల్లాలోని నిడిగొండ సమీపంలో వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఘోర బస్సు ప్రమాద స్థలాన్ని తెలంగాణ రీజినల్ ట్రాన్స్ ఫోర్ట్ అథారిటీ మెంబెర్ చిలువేరు అభి గౌడ్ పర్యవేక్షించారు బాధితుల వివరాలని గురించి తెలుసుకున్నారు అదే విధంగా లారీ డ్రైవర్ని ప్రమాదం ఎలా జరిగింది అని కూడా తెలుసుకున్నారు, బాధితులను పరామర్శించి జాతీయ రహదారిపై అర్ధ రాత్రి ప్రాంతంలో మరమ్మతులకు గురై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన బస్సు అతి వేగంగా ఢీకొట్టడం వల్ల ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. లారీ డ్రైవర్, లారీ ఆగిపోయిన వెంటనే టోల్‌గేట్ అధికారులకు సమాచారం ఇచ్చి, ప్రమాదం జరగకుండా నివారించడానికి ఆ ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ, టోల్‌గేట్ సిబ్బంది 'వస్తాం' అని చెప్పి సకాలంలో ఘటనా స్థలానికి రాలేదు. టోల్‌గేట్ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగి, అందులో ఇద్దరు అమాయకులు మరణించారని అభి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘోర ప్రమాదంపై సీరియస్ చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ నిర్లక్ష్యం వల్ల జరిగిన ఈ మరణాలకు బాధ్యులను చేయాలని, ఈ విషయాన్ని వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. ఈ ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా టోల్‌గేట్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని చిలువేరు అభి గౌడ్ బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రాణ నష్టాలు తెలిపారు జరగకుండా నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

బిసి నాయకులు చందుపట్ల జనార్ధన్,



కరీంనగర్ /హుజురాబాద్/, నవంబర్ 16/అక్షరం న్యూస్:

హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున బీసీల రిజర్వేషన్ కొరకు ప్లకార్డ్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చందుపట్ల జనార్ధన్, మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ను బీసీలకు అమలు చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన ఈ రిజర్వేషన్ వరకు తాము నిరంతర పోరాటం చేస్తామని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలిపారు.ఈ కార్యక్రమంలో చందుపట్ల జనార్ధన్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సందేల వెంకన్న, ఇప్పకాయల సాగర్, నడిగోటి రమేష్, న్యాయవాది ముష్క శంకర్, తాళ్లపల్లి అమరేందర్, చీకోటి వెంకటరమణ, తొగరు స్వామి, తిప్పారపు భూమయ్య, వంగ గణేష్, గోస్కుల మధుకర్, రావుల రాజేష్, పసుల స్వామి, జూపాక నరసింహాచారి, మామునూరు ప్రవీణ్, ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పై పోలీసుల మెరుపు దాడి





- అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లు స్టేషన్ కు తరలింపు
- అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు.
- వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి.

కరీంనగర్/వీణవంక/నవంబర్ 16/అక్షరం న్యూస్: వీణవంక మండలం కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామలలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకతలిస్తున్నారన్న సమాచారం మేరకు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి నిర్వహించి ఆక్రమంగా ఇసుకను తరలిస్తున్న 7 ట్రాక్టర్లను గుర్తించి, పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ అశోక్ కానిస్టేబుల్స్ వినీత్, దినేష్ లో పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి అభయాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా జరిగిన నవ చండీ యజ్ఞం





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అభయాంజనేయ స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి ఆదివారం నిర్వహించిన నవ చండీ యజ్ఞం భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. కరీంనగర్ వాస్తవ్యులు శ్రీహరి శర్మ నేతృత్వంలో , మొత్తం 49 దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు. ఉదయం 8 గంటలకు గణపతి పూజతో ప్రారంభమైన ఈ మహాయజ్ఞం, నవగ్రహ హోమం, మన్యుసూక్త హోమం అనంతరం ప్రధాన చండీ హోమంతో కొనసాగి, మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతితో ఘనంగా సమాప్తమైంది.ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి, హోమ కుండాల నుంచి ఎగసిన మంత్రోచ్చారణల శబ్దం, ధూపదీప నైవేద్యాల సువాసనలు వాతావరణాన్ని పవిత్రంగా మార్చాయి. ఆలయ పూజారి రుద్రభట్ల శ్రీకాంత్ శర్మ, వేద పండితులు శ్రీహరి శర్మ వామన శర్మ ఆధ్వర్యంలో యజ్ఞకార్యక్రమం సంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది.ఈ మహాయజ్ఞం కోసం ప్రధాన హోమకుండంతో పాటు 12 ప్రత్యేక కుండాలు ఏర్పాటు చేయటం మరింత ఆకర్షణగా నిలిచింది. యజ్ఞంలో పాల్గొన్న వారికి పుణ్యఫలాలు కలుగాలని, కుటుంబాల్లో శాంతి-సౌభాగ్యాలు నెలకొనాలని పండితులు ఆశీర్వచనాలు అందించారు.యజ్ఞానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ సమర్థవంతంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి దర్శనం, హోమాల్లో పాల్గొని తమ కోరికలు కోరుకున్నారు.అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రతి ఏడాది కార్తీకమాసం చివరి ఆదివారం నిర్వహించే ఈ చండీ యజ్ఞం, ఆ ప్రాంతపు ప్రముఖ ఆధ్యాత్మిక వేడుకగా పేరొందింది.



# బస్సు ప్రమాదంలో మృతులకు,గాయాల పాలైన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

- సిపిఎం రఘునాథపల్లి మండల కార్యదర్శి డిమాండ్

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 16:

బస్సు ప్రమాదంలో చనిపోయి, గాయాల పాలైన క్షతగాత్రులకు ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

మండలంలోని నిడిగొండ గ్రామ సమీపంలో తెల్లవారుజామున వరంగల్ నుండి హైదరాబాదు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదాన్ని సిపిఎం రఘునాథపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గంగా పురం మహేందర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు వరంగల్ నుండి హైదరాబాదు కు వెళ్ళవలసిన వరంగల్ డిపో ఆర్టీసీ బస్సు వెళుతున్న క్రమంలో నిడిగొండ సమీపంలో జాతీయ రహదారిపై ఇసుక లారీకి వెనక నుండి గుద్దుకొని పెద్ద ఎత్తున ప్రమాదానికి గురై అందులో ఇద్దరు వ్యక్తులు మరణించారు అదేవిధంగా చాలామందికి తీవ్రమైన గాయాలు కావడం జరిగింది వీరందరికీ ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ఇవ్వాలని



డిమాండ్ చేశారు ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో చాలా రకాల రోడ్డు ప్రమాదాలు గురి అవుతున్నాయి దీనిని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు,తక్షణమే రోడ్డు భద్రత అధికారులు ఎప్పటికప్పుడు డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన కల్పించడం మర్చిపోయారని గుర్తు చేశారు ప్రజల ప్రాణాలు ఆర్టీసీ సంస్థ పై భరోసా నమ్మకంతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించడం జరుగుతుంది కానీ వరుస ప్రమాదాలతో ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే ప్రజలు భయపడవలసిన పరిస్థితి ఉందని వారన్నారు వీరికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు ప్రమాదాలపై అధికారులు దృష్టిసాదించాలని అన్నారు లేనిపక్షంలో రోడ్డు రవాణా ట్రాన్స్పోర్ట్ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నామాల యాదగిరి, పొదల లవ కుమార్, తూడి ఐలయ్య,గోపగోని వెంకటేశ్వర్లు, మామిడాల సిద్ధులు,తోకల వెంకట్ రెడ్డి, లింగాల రవి, గాడి శివ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ చైర్మన్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



పెద్దపల్లి టౌన్ నవంబర్ 16 అక్షరం న్యూస్

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఈర్ల సరూప కుమారుడు విశ్వతేజ అకాల మరణ వార్త దిగ్భ్రాంతి కలిగించిందని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి విశ్వతేజ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ కొడుకు కోల్పోవడం ఏ తల్లిదండ్రులకైనా జీవితాంతం నిండని లోటు ఈర్ల కుటుంబం ధైర్యంగా ఉండాలి అని దేవుడు వారి కుటుంబానికి ఆత్మస్థైర్యం ఇవ్వాలి అని అన్నారు విశ్వతేజ ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ దీనితో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి వెంట పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్ మాజీ వైస్ చైర్మన్ మోబిన్ మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్, కార్తీక్, బిఆర్ఎస్ నాయకులు వెన్నం రవీందర్, వడ్డేపల్లి తిరుపతి, పల్లె మధు, లింగమూర్తి నాయకులు ఉన్నారు

## రాగినేడు పాఠశాల విద్యార్థుల నూతన క్రీడా దుస్తుల ప్రదర్శన: మైదానంలో ఆకృతి

### ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థుల అద్భుత ప్రదర్శన



రాగినేడుపెద్దపెల్లి రూరల్ నవంబర్ 16 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని, క్రమశిక్షణను పెంపొందించేందుకు పెద్దపల్లి మండలంలోని రాగినేడు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం పాఠశాల మైదానంలో విద్యార్థులకు నూతన క్రీడా దుస్తులు వేసుకొని వచ్చారు.?ఈ సందర్భంగా, కొత్త డ్రెస్సులు ధరించిన విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా ఓ సామూహిక విన్యాసాన్ని ప్రదర్శించారు. విద్యార్థులందరూ కలిసి మైదానంలో పడుకొని ' (రాగినేడు) అనే అక్షర ఆకృతిని ఏర్పరిచారు.?పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ చురుకుగా పాల్గొనాలని, ఇలాంటి విన్యాసాలు వారిలో జట్టు స్ఫూర్తిని, ఏకాగ్రతను పెంచుతాయని తెలిపారు. ఈ ప్రదర్శనను స్కూల్ భవనం పైనుంచి చిత్రీకరించగా, విద్యార్థుల కృషి స్పష్టంగా కనిపించింది. ఉపాధ్యాయుల చొరవను, విద్యార్థుల క్రమశిక్షణతో కూడిన ప్రదర్శన ను గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులు కొనియాడారు. క్రీడా దుస్తుల పంపిణీతో పాటు,క్రీడా సామగ్రిని కూడా అందజేసినట్లు పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

## జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం

### వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్



కరీంనగర్/ నవంబర్ 16,(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ సప్తగిరి కాలనీ ఎస్సారార్ ఫంక్షన్ హాల్ లో డబ్ల్యూజేఐ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల సాధనే లక్ష్యంగా డబ్ల్యూజేఐ పని చేస్తుందన్నారు. జాతీయ స్థాయిలో 17 రాష్ట్రాలలో కార్యకలపాలు కొనసాగిస్తున్న డబ్ల్యూజేఐ తెలంగాణలో బలమైన శక్తిగా రూపుదిద్దుకుంటోందన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రావికంటి శ్రీనివాస్ వెల్లడించారు. కొన్ని యాజమాన్యాలు జర్నలిస్టులకు వేతనాలు ఇవ్వడం లేదన్న విషయంపై లేబర్ కమిషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఓ వైపున యూనియన్ నిర్మాణం కోసం కృషి చేస్తూనే మరో వైపున జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేస్తున్న ఘనత డబ్ల్యూజేఐకే దక్కిందని రావికంటి శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, అనిల్ దేశాయ్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కార్యవర్గ సభ్యుడు టి.సత్యనారాయణ పాల్గొన్నారు.బి ఎం ఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటయింది. స్థానిక సప్తగిరి కాలనీలోని ఎస్ ఆర్ ఆర్ బాంకెట్ హాలులోజరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా దారం జగన్నాథరెడ్డి(భారత శక్తి), ఉపాధ్యక్షులుగా మొగురం రమేష్, (తెలంగాణ తేజ ఎడిటర్) నర్సరీ కేదారి,(ప్రజాస్థానం దినపత్రిక) ప్రధాన కార్యదర్శిగా గుడాల శ్రీనివాస్ (దిశ), మహిళ కార్యదర్శులుగా వేముల సుమ (బతుకమ్మ టీవీ) లావణ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎనగందుల రవీందర్ ( ప్రజాసాక్షి), జి రమేష్ (బీఆర్ కె న్యూస్), సంయుక్త కార్యదర్శులుగా కీసర సదానంద్ (మన తెలంగాణ), డి ఎస్ ప్రసాద్ (ఎడిటర్ తెలంగాణ న్యూస్) బూర్ల వెంకటేష్ (ప్రజాసాక్షి) కోశాధికారిగా చిటుమల్ల మహేందర్ కార్యవర్గ సభ్యులుగా కృష్ణ హరి (తెలుగు ప్రభ) అనుగు శ్రీనివాసరెడ్డి, జి రామకృష్ణ (విజయక్రాంతి), కంది శ్రీనివాసరెడ్డి (వార్త), పి సంతోష్ గౌడ్ (ఆంధ్రప్రభ), గుడి కందుల దాసు (అక్షరం),జాలి నరేష్, కస్తూరి ప్రభాకర్ (డెస్క్), ఆకుల సంజీవరావు, గంగం రాజు (వుదయం), కే రవీంద్ర చారి (జనత), ఎండి రహీముద్దీన్ (స్కై లైన్), సిహెచ్ వెంకటేష్ (నవ జ్యోతి), కే కుమార్ (జనం న్యూస్)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# న్యాయబద్ధమైన రిజర్వేషన్‌లు అమలుచేయాలన్నదే బీసీల ఆకాంక్ష

- కాకా కలేల్కర్ కమీషన్ తుంగలో తొక్కినట్లే మానిఫెస్టోను అవమానించిండ్లు
- మానిఫెస్టోతో అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- రిజర్వేషన్‌లు లేకుండా ఎన్నికలకు పోతే బీసీ సమాజం ఊరుకోదు
- పార్టీలు...కులాలకు అతీతంగా బీసీ హక్కుల కోసం పోరాటం చేయాలే
- రన్ ఫర్ జస్టిస్‌తో బీజేపీ..కాంగ్రెస్ ప్రభుత్వాలు కళ్లు తెరువాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 16 అక్షరం న్యూస్:

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేష‌న్‌లు అమలు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో రామగిరి రాణిరుద్రమదేవి స్టేడియం నుంచి పన్నూర్ సెంటర్ వరకు చేపట్టిన రన్ ఫర్ జస్టిస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్‌లను బీసీ సమాజం కోరుకుంటుందని, న్యాయబద్దమైన రిజర్వేషన్‌లు ఖచ్చితంగా అమలు చేయాలన్నదే బీసీల ఆకాంక్షఅని ఆయన అన్నారు. దేశంలో రాష్ట్రంలో సింహభాగం పాలించిన పాలకులు బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అర్థం చేసుకుని పాలించలేదన్నారు. ఇప్పటికి రిజర్వేషన్‌లు అడుగుతున్నారంటే పాలకులు అవమానపడాలని ఆయన అన్నారు. కులవృత్తులను ఆధారంగా పనిచేసి రక్తాన్ని ధారపోసి కట్టిన టాక్సీలతో ప్రభుత్వాలను నడిపిస్తున్న పాలకులకు అవగాహనలేదని, కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు కళ్లు తెరువాలని ఆయన అన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్ గురించి చెప్పే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు, రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరిగే నాయకులకు రాజ్యంగం అర్థం అయితే వెంటనే రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన హితవు పలికారు. అంటరానితనం, వివక్ష, ఆకలితో ఈ సమాజం ఉండకుండా పైకి తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మానీఫెస్టోలో అనేక అంశాలను పెట్టిందని, బీసీలకు ఉద్యోగ, రాజకీయ, విద్యా పరంగా రిజర్వేషన్‌లతో పాటు వృత్తి పరంగా రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ అంశాలను విస్మరించిందన్నారు. ఆనాడు కాకా కలేల్కర్ కమీషన్‌ను తుంగలో తొక్కినట్లు ఈనాడు తన మానీఫెస్టోను అవమానపర్చుకుంటుందని ఎద్దేవా చేశారు. చట్టపరంగా ఏ విధంగా రిజర్వేషన్‌లు తీసుకోవాలే ఆలోచించకుండా ఈ సమాజంలో అరచేతిలో ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని తెలిసినా భయం లేకుండాపోయిందన్నారు. రిజర్వేషన్‌లు లేకుండా ఎన్నికలకు వెళ్లే బీసీ సమాజంఅగ్నిగుండంలో వేస్తుందనే విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఆనాడు మానీఫెస్టోతో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఈనాడు రాజకీయ రిజర్వేషన్‌లే కాకుండా విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ , కార్పోరేషన్‌లలో ఎంబీసీ కమీషన్ వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటి వరకు చిత్తశుద్దితో పనిచేయలేదని విమర్శించారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్‌ఫర్ జస్టిస్ కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలకు కళ్లు తెరిపిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ హక్కుల కోసం కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, బీజేపీ, కాంగ్రెస్‌లో ఉన్న బీసీలు సైతం ఈ కార్యక్రమానికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సంఘం, ఏ పార్టీలో ఉన్నా బీసీ జేఏసీతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# దుల్కర్, రానా హిట్ కొట్టారా?

దుల్కర్ సల్మాన్, రానా.. ఇద్దరూ సినిమా అంటే ప్రత్యేకమైన అభిరుచి వున్న నటులు. ఈ ఇద్దరూ కలసి నటిస్తూ నిర్మించిన సినిమాగా అందరి దృష్టిని ఆకర్షించింది ‘కాంత’. ఇదొక పీరియాడిక్ డ్రామా. ఈ కథకు సంబంధించి తమిళనాడులో వివాదాలు కూడా చోటు చేసుకున్నాయి. అయితే సినిమా టీం మాత్రం ఇది ఎవరి బియోపిక్ కాదు.. ఫిక్షనల్ స్టోరీని చెప్పింది. మరి బియోపిక్ లా అనిపించిన ఆ ఫిక్షనల్ కథ ఏమిటి ? దుల్కర్, రానా కలసి చేసిన ఈ ప్రయత్నం ప్రేక్షకులని అలరించిందా? రివ్యూలో చూద్దాం.




కథ

అయ్య (సముద్రఖని) పేరు ప్రఖ్యాతలున్న దర్శకుడు. తన తల్లి శాంత కథని సినిమాగా తీయాలనుకుంటాడు. తన శిష్యుడైన మహదేవన్ (దుల్కర్ సల్మాన్) అందులో హీరో. మహదేవన్ కు స్టార్ ఇమేజ్ తీసుకొచ్చింది అయ్యనే. కానీ ఇద్దరి మధ్య ఈగో క్లాష్ తో దూరం పెరుగుతుంది. కొన్ని కారణాల వలన ఆగిపోయిన ‘శాంత’ మళ్ళీ పట్టాలెక్కుతుంది. అయితే ఈసారి తను చెప్పిన క్లైమాక్స్‌తోనే సినిమాని తీయాలనే కండీషన్ పెడతాడు మహదేవన్. అంతేకాదు శాంతని %-%కాంత%-%గా మార్చేస్తాడు. కథానాయికగా కుమారి (భాగ్యశ్రీ బోర్సే) ప్రాజెక్ట్ లోకి వస్తోంది. కుమారి, మహదేవన్ మధ్య ప్రేమ చిగురిస్తుంది. ఈగో క్లాష్ తో సాగుతున్న సినిమాకి మరో సమస్య వచ్చిపడుతుంది. సినిమా యూనిట్ లో ఒకరు హత్యకు గురవుతారు. ఆ హంతకుడిని కనిపెట్టేందుకు ఇన్స్‌పెక్టర్ దేవరాజ్ (రానా దగ్గుబాటి) రంగంలోకి దిగుతాడు. తర్వాత ఏం జరిగింది? హత్య చేసింది ఎవరు? అయ్యా, మహాదేవ్ ఈగో కి కారణం ఏమిటి? చివరి కాంతకి ఎలాంటి క్లైమాక్స్ దొరికుందనేది తెరపై చూడాలి.

విశ్లేషణ: సినీ రంగంలో ఉద్దండులైన దర్శక, హీరో మధ్య నెలకొన్న ఈగో క్లాష్ కాన్ఫ్లిక్ట్ తో నడిచే కథ ఇది. ఈ కాన్ఫ్లిక్ట్ కి ఒక మర్డర్ మిస్టరీ తోడు కావడం, అలాగే 1950 నేపథ్యం కావడంతో తెరపై చూస్తున్నప్పుడు ఒక కొత్త అనుభూతి కలిగించింది. సినిమా మొదలైన ఐదు నిమిషాల్లోనే అలనాటి సినీ ప్రపంచంలో ప్రేక్షకుడు లీనమైపోతాడు. ప్రథమార్ధం సినిమాలో సినిమా చుట్టూ నడిచే సన్నివేశాలు నిజంగా సినిమాని ఫిల్మ్ మేకింగ్ ని ఇష్టపడే ప్రేక్షకులకు మరింతగా నచ్చుతాయి. మర్డర్ తో కథ కొత్త మలుపు తిరుగుతుంది. సెకండ్ హాఫ్ హత్య కేసు పరిశోధన చుట్టూనే సాగుతుంది. సడన్ తీసుకున్న ఈ టర్న్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ ఫీలింగ్ కలిగిస్తుంది. రానా పాత్ర ప్రవేశం ఆసక్తిని పెచుతుంది. కాకపోతే ఇన్వెస్టిగేషన్ కాస్త లాగ్ అనిపిస్తుంది. అయితే క్లైమాక్స్ సినిమాకి ఆయువు పట్టుగా నిలిచింది. అక్కడ పండిన డ్రామా, దుల్కర్ నటన నెక్స్ట్ లెవల్ లో వుంటుంది.

నటీనటులు: ఈ సినిమాకి బలం కథ కథనం అనడం కంటే నటీనటులు అద్భుతమైన ప్రదర్శన కారణంగా నిలబడిన సినిమా ఇది. నిజంగా దుల్కర్ తన కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. తన లుక్, పెర్ఫార్మెన్స్, డైలాగ్ డిక్షన్, ముఖ్యంగా క్లోజప్పుల్లో తన ఎక్స్ ప్రెషన్స్ ‘వావ్’ అనిపించేలా వుంటాయి. నటిగా భాగ్యశ్రీకి ఫుల్ మార్కులు పడిపోతాయి. అలనాటి తార పాత్రలో పరకాయప్రవేశం చేసింది. సముద్రఖని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దుల్కర్, సముద్రఖని పోటీపడి నటించారు. రానా పాత్ర కూడా చక్కగా కుదిరింది. నిజానికి ఇందులో ఇన్వెస్టిగేషన్ కొత్తగా వుండదు. కానీ రానా ప్రజెన్స్ రొటీన్ ని కూడా ఇంటెన్స్ గా ఫీల్ అయ్యేలా చేసింది.

టెక్నికల్: సంగీతం, కెమరా వర్క్ ఈ సినిమాకి మరో పెద్ద ఎసెట్. డాని విజువల్స్ ఒక గోల్డెన్ ఏజ్ సినిమా చూస్తున్న అనుభూతిని కలిగించాయి. ఆర్ట్ వర్క్ చక్కగా కుదిరింది. సినిమా, సినిమా నిర్మాణం, వింటేజ్ సినిమాపై ఇష్టం వున్న ఆడియన్స్ కి కాంత మరింతగా కనెక్ట్ అవుతుంది.

## డబ్ల్యూజేఐ కరీంనగర్ జిల్లా ఎన్నికలలో రవీందర్, దాసు ఎన్నిక





కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్ 16(అక్షరం న్యూస్)

వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ ( డబ్ల్యూజేఐ)యూనియన్ కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం కరీంనగర్‌లో జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కర్ణాకర్, అనిల్ దేశాయ్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, చిగురుమామిడి మండలం నుండి ఎనగందుల రవీందర్ డబ్ల్యూజేఐ జిల్లా ఆర్గనై జింగ్ కార్యదర్శిగా, గుడికందుల దాసు ఈసి సభ్యునిగా ఎన్నికయ్యారు. సమావేశానికి హాజరైన సభ్యులు నూతనంగా ఎన్నికైన నాయకులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఎన్నికైన రవీందర్, దాసు తెలిపారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ,జిల్లా నాయకత్వానికి వారు కృతజ్ఞత తెలిపారు.

# రక్తం తక్కువగా ఉందా అయితే ఈ చిట్కాలను పాటించండి ఎంతో ఫలితం ఉంటుంది



రక్తహీనత సమస్య అనేది సహజంగానే చాలా మందికి వస్తుంది. స్త్రీలు, పురుషులు ఇద్దరికీ ఈ సమస్య ఉంటుంది. ముఖ్యంగా స్త్రీలు, చిన్నారులు ఈ సమస్య బారిన పడుతుంటారు. రక్తం తక్కువగా ఉండడాన్నే రక్తహీనత అంటారన్న విషయం విదితమే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే ఐరన్ లోపం ఇందుకు ముఖ్య కారణంగా చెప్పవచ్చు. ఐరన్ లోపిస్తే శరీరం తగినంత ఎర్ర రక్త కణాలను తయారు చేయలేదు. దీంతో రక్తం వృద్ధి చెందదు. ఫలితంగా రక్తహీనత ఏర్పడుతుంది. అయితే రక్తహీనత పెద్ద సమస్య కాదు. ఇందుకు డాక్టర్లు మందులను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే పలు రకాల ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల శరీరానికి ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో రక్తం తయారై రక్తహీనత తగ్గుతుంది.

### రక్తం పెరిగేందుకు చిట్కాలు..

రక్తహీనత సమస్య ఉన్నవారు ఆయుర్వేద వైద్యుల సూచన మేరకు లోహాసవం, పునర్నవాది మండూరం, హరీతకీ చూర్ణం, కుమార్యాసవం వంటి మందులను వాడుకోవచ్చు. అలాగే పలు చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. రక్తహీనత ఉంటే గోధుమలు, శాలి ధాన్యం, కందిపప్పు, మజ్జిగ, పాలు వంటి ఆహారాలను తీసుకుంటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే ధనియాలు 100 గ్రాములు, జీలకర్ర 100 గ్రాములు, వాము 50 గ్రాములు, కందిపప్పు 100 గ్రాములు, మిరియాలు 10 గ్రాములు కలిపి వేయించి పొడి చేయాలి. దీన్ని రోజూ అన్నంలో మొదటి ముద్దగా తింటుండాలి. దీంతో మనం తినే ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల ఐరన్ లభించి రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, ఆకుపత్రి, రేగు గింజల పప్పు కలిపి మెత్తగా నూరి తేనెతో కలిపి తీసుకుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల కూడా రక్తహీనతను తగ్గించుకోవచ్చు.

### ఈ ఆహారాలను తినాలి..

పుంటి కూర, తోట కూర, పాలకూర వంటి ఆకుకూరలను తరచూ తీసుకోవడం వల్ల ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. వీటి వల్ల కూడా రక్తం పెరుగుతుంది. అలాగే రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు పటికబెల్లం పొడి కలిపిన పాలు తాగుతుండాలి. దీని వల్ల కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. రక్తం పెరిగేందుకు ఇది కూడా సహాయం చేస్తుంది. రోజూ ఒక కప్పు పెరుగులో కొద్దిగా పసుపు కలిపి తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. అలాగే ద్రాక్ష పండ్లు, దానిమ్మ, క్యారెట్లు, బీట్ రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. నల్ల శనగలను రోజూ తింటున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. వీటిని పొట్టుతో సహా తినాల్సి ఉంటుంది. ఇవి కూడా ఐరన్‌ను అందిస్తాయి. రక్తం పెరిగేలా చేస్తాయి.

### ఇవి కూడా అవసరమే..

ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్ వంటి ఆహారాలు కూడా రక్తహీనతను తగ్గించేందుకు పనిచేస్తాయి. అలాగే గుమ్మడి విత్తనాలు, నువ్వులు, జీడిపప్పు, పిస్తాను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటిని రోజూ గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి తింటే ఫలితం ఉంటుంది. అలాగే బ్రోకలీ, పచ్చి బఠానీలు, పొట్టుతో ఉన్న ఆలుగడ్డలు, కిస్మిస్‌లు, యాప్రికాట్స్, అంజీర్ పండ్లను తింటున్నా కూడా రక్తహీనతను తగ్గించుకోవచ్చు. ఇవి శరీరంలో ఐరన్ శాతాన్ని పెంచుతాయి.ు

కోడిగుడ్లు, బెల్లం వంటి ఆహారాలను తింటున్నా కూడా రక్తహీనత తగ్గుతుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తింటుంటే రక్తహీనత సులభంగా తగ్గిపోతుంది. అలాగే నీరసం, అలసట తగ్గి ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు.

## వీటిని తిన్న వెంటనే ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లు తాగకూడదు.. ఎందుకంటే..



ఇంటర్నెట్ డెస్క్: మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నీరు చాలా అవసరం అయినప్పటికీ, కొన్నింటిని తిన్న తర్వాత వెంటనే నీరు తాగడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, అటువంటి సమస్యలను నివారించడానికి, వేటిని తిన్న తర్వాత నీరు తాగకూడదో ఇప్పుడు తెలుసుకుందాం..

**బొప్పాయి:**

బొప్పాయి తిన్న వెంటనే నీరు తాగకూడదు, ఎందుకంటే ఇది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. బొప్పాయిలో ఉండే ఫైబర్, ఎంజైమ్‌ల వల్ల జీర్ణక్రియకు అడ్డంకి ఏర్పడి కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా విరేచనాలకు కారణం కావచ్చు. కాబట్టి, కనీసం 30-40 నిమిషాల తర్వాత దాహం అనిపిస్తే కొద్దిగా గోరువెచ్చని నీటిని తాగడం మంచిది.

**అరటిపండు:**

అరటిపండు తిన్న వెంటనే నీరు తాగడం వల్ల కడుపు ఉబ్బరం లేదా జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు, ఇది కడుపులో జీర్ణ ఎంజైమ్‌లను పలుచబరుస్తుంది. జీర్ణ ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి, అరటిపండు తిన్న తర్వాత కనీసం 30 నిమిషాలు వేచి ఉండి నీరు తాగాలి.

**సిట్రస్ పండ్లు:**

పుల్లని పండ్లు కడుపులో ఆమ్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. తిన్న వెంటనే నీరు తాగడం వల్ల ఈ ఆమ్లాలు పలుచన అవుతాయి, %జూ౧% సమతుల్యతను దెబ్బతీస్తాయి. గ్యాస్ లేదా అజీర్ణానికి కారణమవుతాయి. కాబట్టి, సిట్రస్ పండ్లు తిన్న తర్వాత కనీసం 30 నిమిషాలు నీరు తాగకుండా ఉండాలి.

**వేరుశనగ:**

వేరుశనగలో సాధారణంగా కొవ్వు, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. తిన్న వెంటనే నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. దీనివల్ల అజీర్ణం లేదా కడుపులో భారమైన భావన కలుగుతుంది. ముఖ్యంగా పిల్లలలో ఈ సమస్య సర్వసాధారణం. కాబట్టి, వేరుశనగ తిన్న తర్వాత 20 నుండి 30 నిమిషాలు నీరు తాగకుండా ఉండాలి.

**పాలు:**

గోరువెచ్చని పాలు తాగిన వెంటనే నీరు తాగడం వల్ల పాలలోని ప్రోటీన్లను గ్రహించడానికి కడుపులో ఉన్న ఆమ్లాలు బలహీనపడతాయి. ఇది జీవక్రియను నెమ్మదిస్తుంది. అందువల్ల, జీర్ణ సమస్యలను నివారించడానికి, ఆరోగ్యంగా ఉండటానికి, పాలు తాగిన తర్వాత నీరు తాగడానికి 30 నిమిషాల నుండి గంట వరకు వేచి ఉండటం మంచిది..

## ఛాతీలో మంట వేధిస్తుందా?



ఏం తిన్నా ఛాతీలో మంట వేధిస్తుంటే దాన్ని అసిడిటీగానే పరిగణించాలి. అయితే ఈ సమస్యను అధిగమించగలిగే యోగాసనాలు ఉన్నాయి. అవేంటంటే....

**మార్జారియాసనం:**

వెన్ను, పొత్తికడుపు మీద ప్రభావం చూపించే ఆసనమిది. జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణను పెంచి, జీర్ణసంబంధ అవయవాలకు ఈ ఆసనంతో వ్యాయామం దక్కుతుంది. సున్నితమైన మర్దన జరిగి జీర్ణవ్యవస్థ క్రమబద్ధమై, అసిడిటీ నుంచి విముక్తి లభిస్తుంది.

ఈ ఆసనం ఎలా వేయాలంటే.....

చేతులు, మోకాళ్ల మీద బల్ల ఆకారంలో నేల మీద కూర్చోవాలి.

ఈ భంగిమలో మోకాళ్లు అరడుగు దూరంలో, చేతులు నిటారుగా నేల మీద ఆనించి ఉంచాలి.

ఊపిరి పీల్చుతూ, తలను నెమ్మదిగా పైకి లేపి వెనక్కి వాల్చాలి.

ఇలా చేస్తూ వీపును పైకి లేపి విల్లు ఆకారంలో వంగాలి.

ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, నెమ్మదిగా వెన్ను వంచుతూ, ఊపిరి వదులుతూ పూర్వ స్థితికి రావాలి.

**అధోముఖశవాసనం**

ఆ ఆసనంలో శరీర బరువు చేతులు, కాళ్లపై పడుతుంది. ఈ ఆసనంతో పొత్తికడుపులోకి ప్రాణవాయువు వెళ్లి అసిడిటీ అదుపులోకి వస్తుంది. ఈ ఆసనం వేయడం కూడా సులువే! దీన్ని ఎలా వేయాలంటే.... చేతులు, కాళ్ల ఆసరాతో శరీరాన్ని బల్ల ఆకారంలో వంచాలి.ఊపిరి వదులుతూ నడుమును పైకి లేపి, చేతులు, కాళ్లు నిటారుగా ఉంచాలి.చేతులు, భుజాలకు, కాళ్లు, తుంటికి సమాంతరంగా ఉండాలి. కాలి బొటనవేళ్లు ముందుకు ఉండాలి.

ఇప్పుడు చేతులు నేల మీద బలంగా తాకిస్తూ, తలను వంచాలి. ఈ భంగిమలో చెవులు చేతులను తాకాలి.ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, మోకాళ్లను వంచి, శరీరాన్ని పూర్వ స్థితికి తీసుకురావాలి.

**బాలాసనం**

ఈ ఆసనం శరీరానికి స్వాంతన కలిగించి, జీర్ణవ్యవస్థకు విశ్రాంతిని అందిస్తుంది. ఫలితంగా అసిడిటీ తగ్గుతుంది. ఈ ఆసనం వేసినప్పుడు జీర్ణసంబంధ అవయవాలకు మర్దన జరిగి, బలపడతాయి. ఈ ఆసనం ఎలా వేయాలంటే....

మెకాళ్ల మీద, రెండు పాదాల బొటనవేళ్లు ఒకదానికొకటి తగిలేలా కాళ్లను వెనక్కి వాల్చి కూర్చోవాలి.నడుము పైభాగాన్ని ముందుకు వంచి, పడుకోవాలి.

చేతులు రెండూ ముందుకు చాపి, మోకాళ్లకు సమాంతరంగా నేల మీద ఆనించాలి.

భుజాలు రెండూ కిందకు వాల్చాలి.ఈ భంగిమలో 30 సెకన్లపాటు ఉండి, నెమ్మదిగా పైకి లేవాలి .

## రోజూ చిన్న అల్లం ముక్కను కాస్త బెల్లంతో కలిపి తినండి ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి



అల్లాన్ని మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎక్కువగా మసాలా వంటకాల్లో వేస్తుంటారు. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అలాగే బెల్లాన్ని కూడా మనం తరచూ ఉపయోగిస్తూనే ఉంటాం. దీన్ని ఎక్కువగా తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తారు. అయితే ఆయుర్వేద ప్రకారం అల్లం, బెల్లం మిశ్రమం మనకు ఎన్నో లాభాలను అందిస్తుంది. ఇది అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. రోజూ చిన్న అల్లం ముక్కను కాస్త బెల్లంతో కలిపి తింటుండడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ మిశ్రమం పలు వ్యాధులను నయం చేస్తుంది. అనేక పోషకాలను అందిస్తుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గేలా చేస్తుంది.

### శ్వాసకోశ సమస్యలకు..

అల్లం, బెల్లం మిశ్రమాన్ని రోజూ తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తులు, శ్వాసనాళాల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస సరిగ్గా లభిస్తుంది. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే గొంతు సమస్యలు సైతం తగ్గిపోతాయి. గొంతులో నొప్పి, మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ రెండింటి మిశ్రమం శరీరానికి వెచ్చదనాన్ని అందిస్తుంది. చల్లని వాతావరణం లేదా చలి కాలంలో ఈ మిశ్రమాన్ని తినడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. చలి నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మిశ్రమంలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. దీన్ని తింటే శరీరానికి జింక్, సెలీనియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. దీని వల్ల వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి.

### జీర్ణ వ్యవస్థకు..

ఈ మిశ్రమం జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థలోని వ్యర్థాలను సులభంగా బయటకు పంపుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ మిశ్రమాన్ని తింటే ఐరన్ అధికంగా లభిస్తుంది. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ రెండింటి మిశ్రమాన్ని తింటుంటే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. యాక్టివ్‌గా మారుతారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం పోతుంది.

### స్త్రీల సమస్యలకు..

స్త్రీలు నెలసరి సమయంలో ఈ మిశ్రమాన్ని తింటుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. దీని వల్ల కడుపు నొప్పి, అధిక రక్తస్రావం వంటి సమస్యలు తగ్గుతాయి. నెలసరి సరిగ్గా వచ్చేందుకు ఈ మిశ్రమం దోహదం చేస్తుంది. హార్మోన్ల సమస్యలను తగ్గిస్తుంది. ఇలా అల్లం, బెల్లం మిశ్రమం మనకు ఎన్నో లాభాలను అందిస్తుంది. అయితే ఈ మిశ్రమం కొందరిలో అతి వేడిని కలిగించే అవకాశం ఉంటుంది. కనుక అలాంటి వారు ఈ మిశ్రమాన్ని తినరాదు. అలాగే అలర్జీలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉండాలి. ఈ విధంగా జాగ్రత్తలను పాటిస్తూ ఈ మిశ్రమాన్ని రోజూ తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## ఈ మసాలా దినుసులను తరచూ తీసుకోండి మీ శరీర రోగ నిరోధక శక్తి ఎప్పటికీ తగ్గదు



సీజన్లు మారినప్పుడు లేదా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు చాలా మందికి దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యలు వస్తుంటాయి. గొంతు, ఊపిరితిత్తులు, శ్వాస నాళాల్లో కఫం చేరుతుంది. శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుంది. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉన్నవారికి ఈ సమస్యల తీవ్రత తక్కువగానే ఉంటుంది కానీ రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే మాత్రం ఈ సమస్యలు మరింత ఇబ్బందులకు గురి చేస్తాయి. అలాగే ఫ్లూ, ఆస్తమా, బ్రాంకైటిస్, జ్వరం వంటి సమస్యలు కూడా వస్తాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తరచూ అనారోగ్యాల బారిన పడుతుంటారు. ఒక పట్టాన తగ్గవు. కానీ మన ఇంట్లో ఉండే పలు మసాలా దినుసులను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే రోగ నిరోధక శక్తిని ఎల్లప్పుడూ ఎక్కువగా ఉండేలా చేసుకోవచ్చు. దీంతో అనేక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### ఇంగువ, పసుపు..

మన వంట ఇంటి పదార్థాల్లో ఇంగువ కూడా ఒకటి. దీన్ని కొందరు తరచూ వంటల్లో వేస్తుంటారు. ఇది అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇంగువలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ బయోటిక్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. రోజూ వంటల్లో ఇంగువను వేసి వాడితే ఎంతో ఉపయోగం ఉంటుంది. ఇమ్యూనిటీ పవర్ ఎల్లవేళలా ఎక్కువగా ఉంటుంది. రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే పసుపును కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇది కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోజూ రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగాలి. లేదా పసుపును గోరు వెచ్చని నీటిలో కలిపి కూడా తాగవచ్చు. పసుపు వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు.

## ఎన్ టి పి సి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో సిపత్ లో జెండా ఎగరేసిన బిఎంఎస్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ భారతదేశ విద్యుత్ రంగా రారాజు ఎన్టిపిసి లిమిటెడ్ లో బిఎంఎస్ భారతీయ మజ్దూర్ సంఘ్ ఉద్యోగుల గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో విజయ పరంపర కొనసాగిస్తోంది. రామగుండం ఎన్టిపిసి లో గత నెలలో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించిన బి ఎం ఎస్ ఆ తర్వాత రిహాండ్, కోర్బా లో విజయం సాధించి రికార్డు సృష్టించింది. ఇదే క్రమంలో నవంబర్ 15న జరిగిన చతిస్గడ్ లోని సిపత్ థర్మల్ యూనిట్లో జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో కూడా విజయ కేతనం ఎగురవేసింది. బి ఎం ఎస్ కు 179 ఓట్లు ఐఎన్టీయూసీ కి 160 సిఐటియుకు 60 ఓట్లు వచ్చాయి. ఇంతకుముందు ఐఎన్టియుసి సిఐటియు తలా ఒక ఎన్ బి సి మెంబర్ గెల్చుకోగా ఈసారి సిఐటియు ఓడిపోయింది. ఐ ఎన్ టి యు సి కన్నా బిఎంఎస్ ఎక్కువ ఓట్లు సాధించి ముందంజలో ఉంది.

దేశవ్యాప్తంగా ఉన్న ఎన్టిపిసి పవర్ స్టేషన్లలో గుర్తింపు యూనియన్ లో విజయం సాధించి ఎన్బిసి మెంబర్లు గెల్చుకున్న వారిలో ఐఎన్టీయూసీ 19 మందితో ముందంజలో ఉండగా బి ఎం ఎస్ వరుస విజయాలతో 14 నుంచి తన సంఖ్యను 18కి పెంచుకున్నది. ఐ ఎన్ టి యు సి ని దాటిపోవడానికి మరొక ఎలక్షన్ మాత్రమే ఉంది. కాగా ఏఐటీయూసీ కి 6 సీఐటీయూకు 6 యూనిట్లలో గెలిచి ఒక ఎన్బీసీ మెంబర్ ఉండగా ఇండిపెండెంట్గా యూనియన్లలో గెలిచిన 5 మంది ఎన్బీసీ మెంబర్లు ఉన్నారు మొత్తం 54 మంది ఎన్బీసీ సభ్యులు ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి అధికారంలో ఉండగా ఇటీవల కాలంలో ఎన్టిపిసి లో బిఎంఎస్ అనేక విజయాలు సాధించడం గమనార్హం. అయితే ఎన్టిపిసిలో ఉద్యోగుల సంఖ్య బాగా తగ్గిపోతుంది. ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిపోతున్న క్రమంలో గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బి ఎం ఎస్ దూసుకుపోవడం చర్చనీయాంశంగా మారింది

## త్రికూట ఆలయంలో కార్తీక దీపోత్సవం



జనగామ జిల్లా/తిరుగుట ఆలయంలో రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 16 : మండలంలోని నిడిగొండలో ని త్రికూటఆలయంలో కార్తీకదీపోత్సవం కన్నులనిండుగా జరిగింది. గ్రామస్తులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్తీక దీపాలను వెలిగించారు. దీపాల కాంతుల్లో త్రికూటాలయం కాంతులతో వెలిగింది, మహిళలలు దీపాలు వెలిగించి.. శివ నామస్మరణ చేశారు.కార్యక్రమంలో పూజారులు కృష్ణాచార్యులు, రాజేష్ భార్గవాచార్యులు, జ్యోతి కిరణ్, కర్ల జయపాల్ రెడ్డి, ఉదయ్ కిరణ్, జ్యోతి కిషోర్, ప్రశాంత్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ "చంద్ర పుల్లారెడ్డి" 41వ వర్ధంతిని జయప్రదం చేయండి

- మేరుగు చంద్రయ్య, రాష్ట్ర నాయకులు "అఖిల భారత రైతు-కూలీ సంఘం(ఎ.ఐ.కె.ఎం.ఎస్)"



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ అంతర్గాం మండలం పెద్దంపేట లోని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ(భగత్ సింగ్ భవన్) కార్యాలయ ఆవరణలో భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటనా పోరాట రూపశిల్పి, అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం "పోస్టర్లు ఆవిష్కరణ" చేసారు. ఈ సందర్భంగా ఎ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య, సీ పీ ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ భారత దేశ విముక్తికై, ప్రతిఘటన పోరాటాలే మార్గమని, రివిజనిజం, నయా రివిజనిజం, పార్లమెంటరి పంథాకు వ్యతిరేకంగా సి పి రెడ్డి ప్రతిఘటనా పోరాటాలని ముందుకు తీసుకొని పోయడని, ఆ క్రమంలోనే దేశంలో మొదటిసారి జరిగిన సార్వత్రిక ఎన్నికలో ఉమ్మడి అంధ్రప్రదేశ్ లోని నందికొట్కూరు నుండి ఎం ఎల్ ఏ గా పోటీ చేసీ గెలిచినప్పటికినీ, పీడిత ప్రజల కోసం, తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామాని ప్రకటించి, ఆయుధం పట్టి సాయుధంగా నడిచి ఆచరణచేసి చూపిన ప్రతిఘటన యోధుడని కొనియాడారు, ఈ మహా విప్లవ వీరుని వర్ధంతిని నవంబర్ 19న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి గారు రాసిన రచనల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం కూడ ఉంటుందని దీనికి ప్రజలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

# వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరి దుర్మరణం.. ఆరుగురికి తీవ్ర గాయాలు
- రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద ఘటన




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబరు 16:

వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన సం ఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుండి గోదావరి ఇసుక లోడుతో హైదరాబాద్ కు వెళు న్న లారీ ఇంజన్ కు సంబందించిన జాయింట్ తో పాటు డైపారం ఉడిపోవడం వల్ల బ్రెక్ లైనర్స్ పట్టుకొని లారీ కదలకుండ నిడిగొండ బ్రిడ్జి దిగిన తర్వాత బస్టాండు సమీపంలో ఆకస్మాత్తుగా ఆగిపోయింది. లారీ ఆగిపోయిన అర్ధగంట వ్యవధిలోనే హన్మకొండ నుండి హైదరాబాద్ కు 16 మంది ప్రయాణీకులతో వెళ్తున్న ఆర్టీసీ రాజధానిఎక్స్ప్రెస్ బస్సు ఆగి ఉన్న ఇసుక లారీ వెనుక భాగంను ఢీ-కొట్టింది. ఘటనలో బస్సు ముందు భాగంలో కూర్చున్న హైదరాబాద్ దోమలగూడకు చెందిన పూలమాటి ఓం ప్రకాష్ (75),హన్మకొండ బాలసముద్రంకు చెందిన నవజీత్ సింగ్(52) మృతి చెందారు. అలాగే బస్సులో ప్రయాణిస్తున్న గుర్రపు రవికిరణ్, గుర్రపు స్వరాజ్యలక్ష్మి, నంద కిషోర్, మురళికృష్ణ, హర్షవర్ధన్ తో పాటు మరొకరికి తీవ్ర గాయాలు కాగా, 108లో జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వరంగల్-హైదరాబాద్(163) జాతీయ రహదారిపై అటు రైల్వే ట్రాక్ తో పాటు నిడిగొండ వాగుపై సుమారు కిలోమీటర్ దూరం వరకు నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగిన తర్వాత ఇసుక లోడుతో ఉన్న లారీ ఇంజన్ కు సంబంధించిన జాయింట్తో పాటు డైపారం అనే పారు ఉడిపోవడంతో బ్రెక్ లైనర్స్ ఒక్కసారిగా పట్టివేయడం వల్ల నిడిగొండ బ్రిడ్జి దిగిన తర్వాత లారీ ఆకస్మాత్తుగా ఎటు కదలకుండా ఆగిపోయింది. దీంతో అప్రమత్తమైన లారీ డ్రైవర్ గుదె మల్లేషం లారీ దిగి రోడ్డుపైకి వచ్చి సెల్బా సంబంధించిన టార్చ్ లైటుతో హైదరాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను లారీ ఆగిపోయిన విషయాన్ని తెలియజేసే ప్రయత్నం చేస్తుండగానే, ఆర్టీసీ రాజధాని బస్సు అతి వేగంతో వచ్చి లారీ వెనుక భాగాన్ని ఢీకొంది. అతి వేగంతో వచ్చిన బస్సు లారీని ఢీ-కొన్నప్పటికి బ్రెక్ లైనర్స్ పట్టివేయడంతో లారీ ఒక అడుగు క డా ముందుకు కదుల లేదు. బ్రిడ్జి దిగుతున్న క్రమంలో బస్సు వేగం అతిగా ఉండడం వల్లనే ప్రమాదం జరిగినట్లు సంఘటన స్థలాన్ని చూస్తే అర్థమవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆర్టీసీ రాజదాని ఎక్స్ ప్రెస్ బస్సు డ్రైవర్ తో పాటు ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా జాతీయ రహదారిపై లారీని నిలిపిన లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐడి.నరేష్ తెలిపారు. సంఘటన స్థలాన్ని వెస్ట్ జోన్ డిసీపీ రాజమ హేంద్ర నాయక్ తో పాటు జనగామ డిపో మేనేజర్ స్వాతి సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు



# జీడికే 11 సందర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఆర్.జి%-%1 ప్రాంతంలోని జీడీకే%-%11 ఇంక్లైన్ గనిని ఆదివారం జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ (ఎన్.సి.ఎస్.సి) చైర్పర్సన్ కిషోర్ మక్వాన, సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, లవకుష్ కుమార్, కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్ (ఐ.ఎ.ఎస్), హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ డైరెక్టర్ సునీల్ కుమార్ సింగరేణి సంస్థ ఇంజనీరింగ్ %ఁ% భద్రత విభాగ డైరెక్టర్ తిరుమల్ రావు సందర్శించారు. వీరికి ఆర్.జి%-%1 ప్రాంత ప్రధానాధికారి లలిత్ కుమార్ ఘన స్వాగతం పలికారు.

తదుపరి, గని ఆవరణలో ఎన్.సి.ఎస్.సి చైర్పర్సన్ మరియు సభ్యులు ఆర్.జి%-%1, ఆర్.జి%-%2 ప్రాంతాల అనుసూచిత కులాల సంఘ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

అనంతరం, జీడీకే%-%11 ఇంక్లైన్ భూగర్భ గనికి ప్రత్యేక వాహనంలో ప్రయాణించి 2 సీమ్ %-% 32 స్థాయి వరకు వెళ్లారు. అక్కడ భూగర్భంలో బొగ్గు తవ్వకం ప్రక్రియ, కార్మికుల పని తీరుపై ప్రాంతాధికారి లలిత్ కుమార్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్ గార్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగ అధికారి కవిత నాయుడు, జీడీకే%-%11 గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్, గని మేనేజర్ %ఁ% ఎస్.ఐ.ఎం.ఓ.ఏ సంఘ అధ్యక్షుడు బి. మల్లేశం, కార్మిక సంఘ నాయకులు రంగు శ్రీనివాస్, దొంత వెంకటేశ్వర్లు, ఆర్.జి%-%1, ఆర్.జి%-%2, ఆర్.జి%-%3 ప్రాంతాల అనుసూచిత కులాల లైజన్ అధికారులు సంతోష్ కుమార్, బొంకూరు మోహన్, ఆరేపల్లి హరీష్, ఆర్.జి%-%1 అనుసూచిత కుల/గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడు జనగామ నర్సయ్య, బీసీ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు మరియు పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 16/అక్షరం న్యూస్ :-

మహబూబాబాద్ నియోజకవర్గంలోని కేసముద్రం మండలం,తాళ్లపూసపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన కొత్త గృహాలకు లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ పూజ కార్యక్రమాలు నిర్వహించి, గృహ ప్రవేశాలు చేయించారు. సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు పథకాన్ని విస్తరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,ఆర్టీవో నెంబర్ రావుల మురళీ,జిల్లా నాయకులు బండారి దయాకర్,కదిరే సురేందర్, ఎంపీడీవో జే క్రాంతి,నరేటి కొమరయ్య,రాచర్ల రాములు, జిల్లా నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదులను అడ్డుకునేందుకు వామపక్షాలు ఐక్యం కావాలి

- సిపిఐ సీనియర్ నాయకులు చాడ వెంకటరెడ్డి
- గోదావరిఖని, పెద్దపల్లిలో రెండవ రోజు బస్సు జాతా



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 16 అక్షరం న్యూస్‌బీ

మతతత్వ, పెట్టుబడిదారీ బీజేపీని తరిమికొట్టేందుకు వామపక్షాలను బలోపేతం చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి అన్నారు. సీపీఐ శతవసంతాల సందర్భంగా ఖమ్మంలో డిసెంబర్ 26న జరుగనున్న వందేళ్ల ముగింపు సభను విజయవంతం చేయాలని కోరుతూ జోడేఘాట్ నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు జాతా ఆదివారం గోదావరి ఖని,పెద్దపల్లి జిల్లాలోని పలు మండలాలలో కొనసాగింది.ఈ సందర్భంగా సీపీఐ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన జరిగిన సభలో చాడ వెంకటరెడ్డి ప్రసంగించారు. దేశంలో మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు ఎర్ర జెండా పార్టీలన్నీ ఒక తాటి పైకి రావాలన్నారు. మావోయిస్టులు సైతం కమ్యూనిస్టులతో కలిసి కావాలని, తద్వారా కేంద్రంలోని ప్రజా వ్యతిరేక బీజేపీకి అడ్డుకట్టవేయవచ్చునని చెప్పారు. దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తున్నదని, గడిచిన వందేళ్లలో దేశంలో పేద ప్రజలు, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాడిన ఘనత సీపీఐదేనని చెప్పారు. దేశాన్ని బ్రిటిష్ పాలన నుండి విముక్తి చేసిందని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించి నిజాం రాచరిక పాలన నుండి విముక్తి చేసి ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని కల్పించిన చరిత్ర సీపీఐకి మాత్రమే ఉందన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడా పెట్టుబడి దారులు, కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి ప్రజల భవిష్యత్తును అంధకారం చేస్తుంటే, బీజేపీకి వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను ఏకం చేసి పోరాటాలు నిర్వహిస్తువ్నదని అన్నారు. అలాంటి సీపీఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలను డిసెంబర్ 26న ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో భారీ ఎత్తున నిర్వహించేందుకు సిద్దం అవుతున్నదని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి బస్సు జాతాలను నిర్వహించడం జరుగుచున్నదని చెప్పారు. ఈ జాతా కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి,రాష్ట్ర నాయకులు రెహమాన్,లక్ష్మీనారాయణ, జిల్లా సిపిఐ నాయకులు కే కనకరాజ్, గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, తాళ్లపల్లి లక్ష్మణ్, తుడుపునూరి రమేష్, ఆసాల రమ,కడారి సునీల్, ఆరేపల్లి మానస్ కుమార్, కల్లేపల్లి నవీన్, మార్కాపూరీ సూర్య, రేణిగుంట్ల ప్రీతం, బాలసాని లెనిన్, కల్లేపల్లి నవీన్, హెూసాల రమేష్, అంజి,తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందుగానే

రామ్ పోతినేని నటించిన మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'ఆంధ్ర కింగ్ తాలూకా'. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. కన్నడ స్టార్ ఉపేంద్ర ఇందులో రియల్‌లైఫ్ సూపర్‌స్టార్‌గా నటించారు. మహేశ్‌బాబు.పి దర్శకుడు. ప్రతిష్టాత్మక మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రాన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్టు గతంలో ప్రకటించారు. కానీ కొన్ని కారణాల వల్ల ఒకరోజు ముందుగానే అంటే.. ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానున్నది. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.ఓ అభిమాని బయోపిక్‌గా తెరకెక్కిన సినిమా ఇదని, వేలాది అభిమానుల జీవితాలను ప్రతిబింబించే ఈ సినిమా ఆడియన్స్‌కి అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని మేకర్స్ తెలిపారు. భారతీయ సినీ చరిత్రలోనే కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న సినిమా ఇదని, ఈ నెల 18న కర్నూల్‌లో భారీ పబ్లిక్ ఈవెంట్‌ని నిర్వహించనున్నామని నిర్మాతలు తెలిపారు. రావు రమేశ్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: సిద్ధార్థ్ నుని, సంగీతం: వివేక్, మెర్విన్.

# షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజ కార్యక్రమం





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, రాజేశ్ థియేటర్ ఎదురుగా నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. గౌరవ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు, మాజీ కార్పొరేటర్ మరియు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ప్రధాన అతిథిగా పాల్గొని ప్రారంభ శంకుస్థాపన చేశారు.

గత ఎన్నో దశాబ్దాలుగా చిన్న చిన్న రేకుల షెడ్లలో వ్యాపారాలు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్న స్థానిక వ్యాపారులు, ఇకపై శాశ్వతంగా జి౦1 నమూనాలో సౌకర్యవంతమైన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరగనున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. వ్యాపారులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, మంచి రహదారి రూపురేఖలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంకల్పించినట్లు మహంకాళి స్వామి తెలిపారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతం మొత్తం ఆధునిక నగరంలా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశేషమైన నమ్మకాన్ని కల్పిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, వ్యాపారదారుల సమస్యలను వినిపించి, శాశ్వత నిర్మాణాలకు మార్గం సుగమం చేయడం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# తాళ్లపూస పల్లి గ్రామ సమస్యలు పరిష్కరించాలి



**ఎమ్మెల్యేకు సిపిఎం వినతి.**

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 16/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలం తాళ్లపూస పెల్లి గ్రామంలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం కేసముద్రం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న గ్రామ శాఖ కార్యదర్శి మాద శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కి వినతిపత్రం అందజేశారు నవంబర్ 16 ఆదివారం రోజున తాళ్లపూస పల్లి గ్రామంలో ఎమ్మెల్యేను కలిసి గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు 2023లో పూస పెల్లి ఎస్టి బజార్ నుండి రాజ్య తండా వరకు బీటీ రోడ్డుకు రెండు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని శిలాఫలకం వేసి నేటికీ పనులు పూర్తి చేయలేదని గ్రామపంచాయతీ నుండి చెరువు కట్ట మీదుగా మోరి తండా రోడ్డు నిర్మాణం మూడు కోట్లు మంజూరు కాగా నిర్మాణం పూర్తికాలేదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పహరి గోడ లేక పరిశుభ్రత లోపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వెంటనే స్థానిక సమస్యలు పరిష్కరించి ప్రజల్ని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం స్థానిక నాయకులు శాఖ కార్యదర్శి మాద శ్రీనివాస్ శేఖర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా కొల్లిపాక సారయ్య

రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 16 అక్షరం న్యూస్:

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకుఎన్నికల అధికారి చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటనరికాలనీలోని శ్రీపాద భవన్-ఐఎన్టీయూసీ కార్యాలయ లో పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులుగా కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శిగా పరికిపండ్ల కోటేశం, కోశాధికారిగా కొలిపాక నగేష్, సహ అధ్యక్షులుగా గౌడ ఆంజనేయులు, తాటిపాముల రమేష్, ఉపాధ్యక్షులుగా బండి శ్రీనివాస్, తాటికొండ శంకర్, తా%వ%టికొండ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా పెండెం సత్యనారాయణ, సహాయకార్యదర్శిగా వేముల సతీష్ కుమార్, అనుమాండ్ల రాజశేఖర్, కార్యనిర్వాహక సెక్రటరిగా




కుడిక్యాల హరీష్, కార్యాలయ కార్యదర్శి చింతకింది రమేష్ లు ఏకగ్రీవంగా నియామకమయ్యారు.ఎన్నికల అధికారి సంఘ విధివిధానాలు, కార్యచరణ గురించి ఉపన్యసించారు. సభ్యులందరి పరిచయం, వారి సలహాలు, సందేహాలపై సమాధాన వాఖ్యలనంతరం, నిర్వహించిన ఎన్నికల జాబితాను ప్రకటించి, ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటిని పదవి ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వేముల ఓదెలు, దోమల లక్ష్మిపతి, పలువురు పద్మశాలి ఉద్యోగసభ్యులు తదీతరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609